ANDHRA BHOOMI
SECUNDERABAD ANDHRA PRADESH
Grams: "BHOOMI"
Phones: Editorial—22137
Office—Three Lines—72726
Reg. H. 305
Largest Circulated Telugu Daily Published From The Capital
ఉదయం *

ఆంధ్రభూమి

ఎడిటర్: గోరాశాస్త్రి

సంపుటి 11 : సంచిక 126 * సికిందరాబాద్ 7—2—1971 ఆదివారం * 8 పేజీలు : 18 పైసలు

ఢిల్లీలో పాక్ దౌత్య కార్యాలయం వద్ద పదర్శకులపై బాష్పవాయుప్రయోగం

అర్ధాంతర ఎన్నికలు

(అంధ్రభూమి విలేకరి)

హైదరాబాద్ ఫిబ్రవరి 6

ఇక్కడి ప్రధాన కార్యాలయంలోనేడు అందిన సమాచారం ప్రకారం లోక్‌సభ అర్ధాంతర ఎన్నికలలో పోటీచేసేందుకు వివిధ నియోజకవర్గాలలో నామినేషను దాఖలు చేసినవారు పేర్లివి:

మిర్యాలగూడెం: కర్నాటి భాస్కయ్య, భీమిరెడ్డి నర్సింహారెడ్డి, కేసరి జితేంద్రరెడ్డి

నల్లగొండ: వెదిర నర్సింహారెడ్డి, బి. ధర్మభిక్షం

ఖమ్మం: జి. సత్యనారాయణరావు (ప్రతిపక్షకాంగ్రెస్) కామాక్షి (ఇండిపెండెంట్) మచికూచి రామకృష్ణారావు (మార్క్సిస్టుపార్టీ) చేకూరి కాశయ్య (ప్రజాసమితి) టి. లక్ష్మీకాంతమ్మ (అధికారకాంగ్రెస్)

వరంగల్: కె. సుదర్శనరెడ్డి (అధికార కాంగ్రెస్) ఎస్. బి. గిరి (ప్రజాసమితి) సి. హెచ్. శంకరరావు

కరీంనగర్: ఎం. సత్యనారాయణరావు

ఆదిలాబాద్: కె. వి. కృష్ణారావు

నిజామాబాద్: మురళీమనోహర్ రెడ్డి, రాంగోపాల్ రెడ్డి, అనంతరెడ్డి

మెదక్: ఎస్. జగన్నాథరెడ్డి

మహబూబ్‌నగర్: జె. రామేశ్వరరావు (ప్రజాసమితి) సి. హెచ్. నరసారెడ్డి, టి. కె. సత్యారెడ్డి

[illegible] ఎం. శివ్వదేవ్.

నంద్యాల: పి. నాగిరెడ్డి, అబ్దుల్ సలీం కె. గురువయ్య. వి. వెంకటసుబ్బయ్య (అధికార కాంగ్రెస్) కె. అంకిరెడ్డి (ఇండిపెండెంట్) బొంతలపల్లారెడ్డి (ఇండిపెండెంట్)

నెల్లూరు: మెరిగరామకృష్ణయ్య, డి. రామాచార్యయ్య, ఇ.వి. వెంకటయ్య, ఆర్. దేవదానం, బంగారు లక్ష్మణ్.

కర్నూల్: కోరదరామిరెడ్డి, పాలాది

(మిగతా 2వ పేజీలో)

ఉద్రేకాలకులోబడకుండా పత సామరస్యాన్ని కాపాడాలనిప్రధాని విజ్ఞప్తి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6 (యుఎస్ఐ, పిటిఐ)

భారత విమానాన్ని బలప్రయోగంతో లాహోర్‌కు మళ్ళించిఅక్కడ ప్రేల్చివేయడంపట్ల నిరసనగా ఇక్కడ పాకిస్తాన్ హైకమిషన్ ఎదుట ప్రదర్శన జరుపడానికై వచ్చిన విద్యార్థులపై పోలీసులు బాష్పవాయువు ప్రయోగించి చెదరగొట్టారు కలకత్తాలో కూడా ముస్లిమ్ యువకులు పెద్దఎత్తున నిరసన ప్రదర్శన జరిపారు.

భారత విమానాన్ని బలప్రయోగంతో లాహోర్‌కు మళ్ళించి అక్కడ ప్రేల్చివేయడం అంతర్జాతీయ ప్రాముఖ్యంగల దున్నసంఘటన అనీ ఈ చర్యకు తోడ్పడినందుకు పాకిస్తాన్‌కు వ్యతిరేకంగా ఇప్పటికే కొన్ని చర్యలుగైకొన్నామనీ మరికొన్ని చర్యలు కూడా గైకొనేసున్నామనీ ప్రధాని ఇందిరాగాంధీ నేడు కలకత్తాలో ఒక బహిరంగసభలో ప్రకటించారు

ఇటువంటి పరిస్థితులలో మతసామరస్యాన్ని కాపాడుకోవడం ఎంతైనా అవసరమని ఆమె అన్నారు

ఢిల్లీలో ప్రదర్శన

[illegible] బ్రహ్మాండమైన నిరసన ప్రదర్శనలు జరుగుతున్న పాకిస్తాన్ హైకమిషన్ కార్యాలయాన్ని నాలుగువైపులనుండి అక్కడికి వచ్చిన విద్యార్థుల ఊరేగింపులను పాక్ హైకమిషన్ కార్యాలయానికి రెండువందల మీటర్ల దూరంలోనే పోలీసులు నిరోధించారని పోలీసులు 220 బాష్పవాయి గోళాలను ప్రయోగించి ఈ విద్యార్థులను చెదరగొట్టారు విద్యార్థులకూ, పోలీసులకూ, నేడు కూడా బాహాబాహీ యుద్ధం జరిగింది విద్యార్థులు రువ్విన రాళ్లతగిలి 23 మంది పోలీసులు గాయపడ్డారు.

విద్యార్థులు యువజనులు నేడు కరోల్ బాగ్, రాజేంద్రనగర్ ప్రాంతాలలో యా హోళ్ళ ఖాన్ కొమ్మను దగ్ధం చేసారు.

హైదరాబాద్

గత మంగళవారంనాడు లాహోర్‌లో భారత విమానాన్ని ప్రేల్చివేసిన సంఘ

(మిగతా 2వ పేజీలో)

లక్ష్య పిఫలంగా చంద్రమండలయాత్రికులు మాతృనౌకకు పయనం

స్పేస్‌సెంటర్, హ్యూస్టన్, ఫిబ్రవరి 6 (రాయిటర్, ఎపి)

చంద్రోపరితలంపై మూడు మైళ్ళ మూడు గంటలు గడిపిన అనంతరం, ఆలెన్ షెపర్డ్, ఎడ్గార్ మిచెల్ చంద్రశకటం "అంటారెస్" తాలుకు రాకెట్‌ను ప్రయోగించి. మాతృనౌక అపోలో-14 లోకి తిరిగిరావడానికి చంద్రమండలం కక్ష్యలో ప్రవేశించారు.

శనివారం అర్ధరాత్రి 12-26 గంటలకు "అంటారెస్" చంద్రమండలం కక్ష్యలో ప్రవేశించినదని కంట్రోల్ కేంద్రం ధృవపరచినది

"అంటారెస్"ను మాతృనౌకతో సంధించిన మీదట, స్టువర్టు రూసాతో కలసి ముగ్గురు వ్యోమగాములు రేపు ఉదయం 6-07 గంటలకు మరో రాకెట్‌ను పేల్చడం ద్వారా అపోలో-14ను చంద్రమండలం కక్ష్యలో నుండి తప్పించి భూమికి తిరుగు ప్రయాణం ప్రారంభిస్తారు

చంద్రోపరితలంపై తల క్రిందులుగా ఉన్న శంకు ఆకారపు శిఖరం అంచును (క్రేటర్‌కోన్) వారు నేడు చేరుకోలేకపోయారు.

ఈ శంఖాకారపు శిల అంచుపైకి వెళ్ళి తిరిగి గోతిలోనికి దిగి మట్టులు లేపటం వారి నిర్దేశిత కార్యక్రమాలలో ఒకటి

అయితే వారివెంటఉన్న ఆక్సిజన్ సరిపోదనే కారణంగాను వారి గుండెపోటు హెచ్చుగా ఉన్నందువల్లనూ చంద్రోపరితలంపై రెండవ దఫా నడవడానికి అవసరము అవుతున్నందువల్లను. వారిని ఆ ప్రయత్నం విరమించుకొని వెనుకకు రావలసినదని కంట్రోలు రూము ఆదేశించినది వారు చంద్రోపరితలంపైగల శిలలు, ఇతర వస్తువులను సేకరించారు

అయితే వారు క్రేటర్ శిఖం దక్షిణ గోడ వద్దగల ఒకగుండుపై బలంతంగా ఆగిపోవలసి వచ్చినది

వారు అప్పుడు తామెక్కడ ఉన్నది తెలుసుకోవడానికి, తాము పొందిన శిక్షణను గుర్తుచేసుకోవడానికిమ్యాపునుగురించి పలుసార్లు చర్చించుకున్నారు

ల్యూనార్ ఉపరితలంపై నాట వేయడం వారికి మొదట ఊహించినంత సులభ సాధ్యం కాలేదు

ఒక దశలో షెపర్డ్ గుండెపోటు వేగం

(మిగతా 2వ పేజీలో)

ప్రతిపక్ష కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా రవీంద్ర వర్మ

న్యూఢిల్లీ ఫిబ్రవరి 6

ప్రతిపక్ష కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా శ్రీ రవీంద్రవర్మను పార్టీ అధ్యక్షుడు శ్రీ నిజలింగప్ప నియమించారని పార్టీ కార్యాలయం నేడు ప్రకటించినది.

లక్షద్వీపుల నుండి మహమ్మద్ సయీద్ పోటీలేకుండా ఎన్నిక

కోజికోడ్, ఫిబ్రవరి 6 (యు ఎన్.ఐ)

లక్షద్వీపు, మినికాయ్ అమినిదీవి నియోజకవర్గం నుండి అధికారకాంగ్రెస్ అభ్యర్థి పి. మహమ్మద్‌సయీద్ పోటీలేకుండా ఎన్నికైనట్లు పకటించారని లక్షద్వీపు సచివాలయం నుండి ఇక్కడకు టెలిగ్రాంద్వారా అందిన సమాచారంవల్ల తెలిసింది

ఈ నియోజకవర్గంలో సయీద్ ఒక్కరు మాత్రమే నామినేషన్ దాఖలు చేసారు

నేటి నుండి రాష్ట్రంలో మొరార్జీ పర్యటన

న్యూఢిల్లీ ఫిబ్రవరి 7

ప్రతిపక్ష కాంగ్రెస్ నాయకుడు శ్రీ మొరార్జీదేశాయి రేపటినుండి 10 రోజుల పాటు వివిధ రాష్ట్రాలలో ఎన్నికల ప్రచారానికై పర్యటిస్తారు

బీహార్‌లో 9 10 తేదీలలో పర్యటించి 11 నుండి 16 వరకు మధ్యప్రదేశ్, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్రలలో పర్యటిస్తారు

"తమిళనాడు కాంగ్రెస్" పేరుతో కొత్త పార్టీ

మద్రాసు, ఫిబ్రవరి 6 (యు.ఎన్.ఐ)

తమిళనాడు కాంగ్రెస్ అనే పేరుతో తమిళనాడులో ఒక కొత్త రాజకీయ పార్టీ నేడు అవతరించింది.

అధికార కాంగ్రెస్ పార్టీ డి.ఎమ్.కె తో చేసుకున్న ఎన్నికల సర్దుబాట్ల దృష్ట్యా రాష్ట్ర విధానసభకు పోటీచేయరాదని నిర్ణయించటంవి పార్టీపై తిరుగుబాటు చేసిన సభ్యులలో ఒకరైన శ్రీ సి. ఏ. గజేంద్రన్ ఆర్కాట్టుం నుండి తమిళనాడు విధానసభకు పోటీచేయ నిర్ణయించుకొని ఈ కొత్త పార్టీని స్థాపించాడు

ఈ పార్టీ ఇందిరా తిప్పి పతాకమే కాని దాని మధ్యలో రాట్నానికి బదులుగా న్యాయాన్ని సూచించే తాసు ఉంటుంది.

అఖిలభారత అధికార కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి శ్రీ ఉమా శంకర్ దీక్షిత్‌కు శ్రీ గజేంద్రన్ ఒక లేఖరాసి శ్రీ ఆర్. వి. విశ్వనాథన్ ఆధ్యక్షతలో తమిళనాడులోని అధికార కాంగ్రెస్‌లో నాయకత్వం లోపించటంవల్ల కొత్త పార్టి స్థాపించటం అనివార్యమైందని తెలియజేశారు

షిలాంగ్ జనరల్ పోస్టాఫీసులో అగ్ని ప్రమాదం

షిలాంగ్, ఫిబ్రవరి 6 (యు ఎస్ ఐ)

షిలాంగ్ జనరల్ పోస్టాఫీసు భవనంలో నేడు తెల్లవారి అగ్నిప్రమాదం సంభవించినదని [illegible] పోలీసులు ప్రకటించారు

విమానం మళ్ళింపుకు పాకిస్తాన్ నిరాకరణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6 (యు. ఎస్ ఐ.)

ఇండియన్ ఎయిర్‌లైన్స్ విమానాన్ని బలవంతంగా లాహోర్‌కు మళ్ళించుకుపోయి ఆ తర్వాత విమానాన్ని పేల్చివేసిన దుండగులను భారత దేశానికి అప్పగించబోమని పాకిస్తాన్ నేడు తెలియచేసినది.

ఇస్లామాబాద్‌లోని భారత హైకమిషనరుకు పాకిస్తాన్ పదేశాంగశాఖ వివరంగా తెలిపినట్లు పాక్ రేడియో ప్రకటించినది

విమానాన్ని బలవంతంగా మళ్ళించుకు వచ్చిన మహమ్మద్ అమీన్ కురేషీ మహమ్మద్ అనస్ అనే ఇద్దరు వ్యక్తులు 'భారత జాతీయులు కాదనీ' అందువల్ల వారిని భారతదేశానికి అప్పగించే ప్రసక్తి లేదని భారత హైకమిషనర్ శ్రీ బి. ఆర్. భగత్‌తో చెప్పారు

ఆ ఇద్దరు వ్యక్తులను "కాశ్మీర్ స్వాతంత్ర్య యోధులు"గా పాకిస్తాన్ రేడియో అభివర్ణించినది

భారత విమానాన్ని బలవంతంగా లాహోర్‌కు మళ్ళించుకు పోయిన ఇద్దరు వ్యక్తులు చట్టరీత్యా తీవ్రమైన నేరానికి పాల్పడినందున, విచారణ జరపడానికి గాను వారిద్దరిని అప్పగించాలని భారత ప్రభుత్వం నిన్న పాకిస్తాన్‌కు పంపిన లేఖలో కోరిన సంగతి పాఠకులకు తెలిసినదే.

ఢిల్లీలో పాకిస్తాన్ హైకమిషనర్ కార్యాలయం ఎదుట నిరసన ప్రదర్శనలు జరుగుతున్న విషయాన్ని పాకిస్తాన్ విదేశాంగశాఖ వప్పాంచి తమ హైకమిషనర్ కార్యాలయం [illegible]బంధికి రక్షణ కల్పించాలన్న తమ కోర్కెను భారత ప్రభుత్వానికి తెలుపవలసినదిగా శ్రీ ఆచార్యతో చెప్పారు

శ్రీనగర్ సమస్యపై భద్రతామండలికి పాకిస్తాన్ ఫిర్యాదు

న్యూఢిల్లీ ఫిబ్రవరి 6 (యు ఎస్ ఐ)

పాకిస్తాన్ నిన్న భద్రతామండలికి రాసిన లేఖద్వారా కాశ్మీర్ సమస్యను లేవదీసినదని పాకిస్తాన్ రేడియో నేడు వెల్లడించింది

జమ్మూ కాశ్మీర్‌లో భారత ప్రభుత్వ విధానాలవల్ల ఏర్పడిన పరిణామాలు తీవ్రమైనవి, ప్రమాదకరమూ అయిన పరిస్థితులకు దారితీశాయని పాకిస్తాన్ ఆ లేఖలో ఆరోపించింది

ఈ పరిస్థితులవల్ల రెండుదేశాల మధ్య స్నేహసంబంధాలు లోపించే అవకాశం ఉందనికూడా పాకిస్తాన్ ఆ లేఖలో ఆరోపించింది.

విమానం మళ్ళింపుపై దర్యాప్తుకై కమిషన్

న్యూఢిల్లీ ఫిబ్రవరి 6 (పిటిఐ)

భారత విమానం మళ్ళింపుదర్యాప్తు సమగ్రదర్యాప్తు జరిపేందుకు కేంద్ర ప్రభుత్వం ఒక ఉన్నతాధికార సంఘాన్ని నియమించినది

ఈ సంఘంలో కేంద్ర మంత్రి మండలి కార్యదర్శి హోంశాఖ కార్యదర్శి ప్రధాని కార్యదర్శి సభ్యులుగా ఉంటారు.

ఈత్రి సభ్యసంఘం ఈ విషయమై సమగ్రదర్యాప్తు జరిపి రెండు వారాలలోగా తమ నివేదికను సమర్పిస్తారు

పేరు వివిధ గూఢచారి శాఖల సహాయాన్ని తీసుకుంటారు

విమానాన్ని మళ్ళించడానికి అధికారులు అజాగ్రత్త కారణమా అన్న విషయాన్ని కూడా పీరు పరిశీలిస్తారని అధికార ప్రతినిధి ఒకరు తెలిపారు

అస్సాంలో తంతి-తపాల సిబ్బంది సమ్మె విరమణ

గౌహతి ఫిబ్రవరి 6 (పిటిఐ)

అస్సామ్ మండలం తంతి - తపాలా శాఖ ఉద్యోగులు ఐదురోజులుగా జరుపుతున్న సమ్మెను నేటి అర్ధరాత్రినుండి విరమించినట్లు ప్రకటించారు.

మీరుపొయిని ఒక సత్కార్యానికి వెచ్చించండి అది మీకుగొప్ప అదృష్టాన్నికూడాచేకూర్చవచ్చు!

తొందరపడండి

వెల్‌ఫేర్‌ఫండ్ 14వ రాఫిల్ డ్రా తేది త్వరలో సమీపిస్తోంది

ఇదివరకే లక్షలాది ప్రజలు తమ టిక్కెట్టును కొన్నారు

మీరు కూడా నేడు ఎందుకు కొనగూడదు?

మొదటి బహుమతి రూ. 2,50,000
(అన్ని సీరీసులకు కలిపి)

ఒక రెండవ బహుమతి	రూ.	25,000	(ప్రతి సీరీసులో)
ఒక మూడవ బహుమతి	రూ.	5,000	(")
40 నాల్గవ బహుమతులు ఒక్కొక్కటి	రూ.	500	(")
500 ఐదవ బహుమతులు ఒక్కొక్కటి	రూ.	100	(")

టిక్కెట్టు వెల 1 రూపాయి మాత్రమే

మొదటి బహుమతి పొందిన టిక్కెట్టు అమ్మినవారికి 25.000; 15వ రాఫిల్ టిక్కెట్టు బోనసుగాఇవ్వబడును.

100 టిక్కెట్ల వెల రూ. 75 మాత్రమే : టిక్కెట్ల సొమ్ము ముందుగానే చెల్లించవలెను.

అమ్మకపుదార్లకు బహుమతులు

అత్యధికముగా టిక్కెటు అమ్మిన అమ్మకపుదారుకు ఈ క్రింది బహుమతులు ఇవ్వబడును.
మొదటి బహుమతి: 2000 15వ రాఫిల్ టిక్కెట్టు, రెండవ బహుమతి: 1 00, 15వ రాఫిల్ టిక్కెట్టు,
మూడవ బహుమతి 500, 15వ రాఫిల్ టిక్కెటు.

డ్రా తేది 15-2-1971

ఏజంట్లు తమ టిక్కెట్లను ముందుగా సొమ్ము చెల్లించి ఈ దిగువ చిరునామా నుండి పొందవచ్చును.

గౌరవ కార్యదర్శి, ఆంధ్రప్రదేశ్ సంక్షేమ నిధి
నెం. బి. 5-8-51 లక్ష్మీభవన్, పతేసుల్తాన్ వీధి, నాంపల్లి, హైదరాబాదు-1
తంతి : "వెల్‌ఫేర్" ఫోన్ : 56004

ఠాకూర్ వి. హరి ప్రసాద్
గౌరవ కార్యదర్శి

సౌభాగ్యము మరియు అభ్యుదయం * ఆంధ్రప్రదేశ్ సంక్షేమ నిధి లక్ష్యాలు

ఈద్ శుభాకాంక్షలు



జిందాతిలిస్మాత్
(యూనానీ ఔషధము)
తలనొప్పి, దగ్గు, జలుబు
కఫరా మలేరియా
విరేచనములు
మరియు ఇతర
శరీర నొప్పులకు
అద్భుతముగా పనిచేయును

శుభ్రమైన
మరియు
ఆరోగ్యవంతమైన
పళ్ళకోసం
ఫారూఖీటూత్
పౌడర్

ఫారూఖీ పళ్ళపొడి మామూలు ప్యాకింగులలోనేగాక ఇప్పుడు ఆకర్షణీయమైన ప్యాకింగులు ఫ్యామిలీ సైజు మరియు ఎకానమీ సైజు టిన్నులలో లభిస్తున్నది.

దయచేసి అఖిలభారత పారిశ్రామిక ప్రదర్శనములోగల మా స్టాలును దర్శించండి

కార్ఖానా జిందాతిలిస్మాత్
హైదరాబాద్ - ఆ. ప్ర.

(A.A.)

పంచాంగం

ఆదివారం, ఫిబ్రవరి 7

స్వస్తిశ్రీ శాంద్రమాన పార్థివ నామ సంవత్సర మాఘ బహుళ ద్వాదశి ఉదయం గం॥ 7-తరువాత 11॥ల వరకు. తదుపరి త్రయోదశి అర్ధరాత్రి ఉదయం గం॥ 11-21 నిం॥ల వరకు. తర్వాత పునర్వసు నక్షత్రం రాత్రి గం॥ 12-19 నిం॥ల నుండి గం॥ 2-08 నిం॥ల వరకు.

ఉదయము ప్రయాణములకూ, ఉద్యోగ ప్రయత్నములకూ, స్త్రీకృత్యలేషణకూ, క్రీడారంగ సంబంధ విషయములకూ, గృహనిర్మాణమునకు మూర్తులకూ. వ్యాపార సంబంధ విషయములకూ. శుభముకాదు.

మధ్యాహ్న సాయం సమయములు వ్యాపారపు ఒప్పందములకూ, గృహములు, భూములు కొనుగోలు చేయుటకూ. ప్రయాణములకూ, ఉద్యోగ ప్రయత్నములకూ, స్త్రీకృత్యలేషణకూ. బహిరంగ సభలకూ శుభము.

వ్యాపార రంగం:- వెండి బంగారములు స్థాకులు, షేర్లు యథాతథముగా నుండును. నూనెలు, నూనె గింజలు. ధర తగ్గును. వ్రత్తి, జనవనార ధర హెచ్చును.

ఆంధ్రభూమి

ఆదివారం, 7 ఫిబ్రవరి 1971

పాక్ నియంత చేబట్టిన శీర్షాసన ప్రక్రియ

చిరకాల సంప్రదాయ సిద్ధమైన దౌత్యరంగ మర్యాదలను పాటించాలని మన కేంద్ర ప్రభుత్వానికి సలహాయిస్తూ పాకిస్తాన్ ప్రభుత్వం వ్రాసిన లేఖ తలుచుకుని మనం ఆశ్చర్యపడరాదు;- "సూక్తిముక్తావళి"ని తాదనగలమా?- బలవంతముగా మన విమానాన్ని లాహోరుకు యిద్దరు కిరాతకులు. దేశద్రోహులు. తరలించారు;- అక్కడ దానికి యథోచితముగా (దేశద్రోహుల సంప్రదాయాన్ననుసరించి) దహనసంస్కారం చేశారు;- పాక్ నియంతలు తమాషాగా చూశారుగాని. దుండగులను పట్టుకుని బంధించలేదు;- ప్రతిచర్యగా మన ప్రభుత్వం పాక్ విమానాల భారత గగనతలమార్గ ప్రయాణాలను నిషేధించింది.

నిషేధ నిర్ణయం దౌత్యరంగంలో అనూచాన మర్యాదలకు విరుద్ధమని పాకిస్తాన్ అభిప్రాయం;- "ఎవరో" దుశ్చర్యకు తలపడ్డారు;- తన్మూలముగా ఒక సమస్య ఉద్భవించింది;- ఐతే మాత్రం?- మన ప్రభుత్వం సమరస భావంతో ప్రవర్తించి, పరస్పర సంప్రదింపుల్ద్వారా పరిష్కరించుకోవచ్చును;- అంతేగాని మన గగన మార్గాన పాక్ విమానాలు పయనించరాదన్నంతమేరకు వెళ్ళి, పాకిస్తాన్‌ను అనవసరంగా యిబ్బంది పెట్టడం దేనికి?

శీర్షాసనంవేసి సమస్యను తిలకించడం ఒక పద్ధతి;- ఉభయ దేశాలకూ సంబంధించిన యథార్థాలన్నింటినీ పట్టుకుని, పాటిచేత శీర్షాసనం వేయించడం పాకిస్తాన్ పరిపాలకులు మొదటి నుండీ అలవాటు;- సమయానుకూలముగా రెండు విధానాలనూ వినియోగించి పాక్ నియంతలు తమ తెలివితేటలకు మెరుగుపెడుతూనే ఉన్నారు.

ఇస్లామాబాద్ నియంతలతోపాటు మనంకూడా వేస్తే, బాట్లు బాలా సబబుగా మాటాడుతున్నారని అంగీకరించి తీరాలి.

జరిగినదేమిటి?- ఇద్దరు దేశద్రోహులు శ్రీనగర్‌లో యథేచ్ఛగా విహరించి. కుట్రవన్నితే. కాశ్మీర్ ప్రభుత్వం కళ్లు మూసుకుంది;- అది పాకిస్తాన్ బాధ్యత ఎలా అవుతుంది?- విమానాన్ని లాహోర్ దించారు;- పాక్ నియంతలు ఎలా నివారిస్తారు? వాళ్ళ చేతుల్లో "విన్టల్స్" ఉన్నాయి;- జేబుల్లో బాంబులున్నాయి.

అంచేత పాక్ నియంతలు భయపడ్డారు;- అక్కడ మిలిటరీ ప్రభుత్వం రాజ్యమేలుతున్నా, ఆయుధాలనుచూస్తేవాళ్ళకుభయం;- విమానంలోని ప్రయాణీకులనూ, విమానాన్ని నడిపించే సిబ్బందినీ, ఇద్దరు దేశద్రోహులూ కరుణించి వదిలివేశారు;- అంతేగాని పాక్ అధికారులు రక్షించలేదు;- ఎలారక్షిస్తారు పాపం? ఐనా తంటాలు పడి 48 గంటలసేపు ఒక హోటల్‌లో నిర్బంధించి ఉంచారు;- పోనీ. మనవారిని వెంటనే మరొక విమానాశ్రయం నుండి మన దేశానికి ఎందుకు పంపించలేదు?- అది దౌత్యరంగ మర్యాదకాదు;- సరే, మనం వేరే ఇంకొక విమానాన్ని పంపిస్తామంటే ఎందుకు అనుమతించలేదు?- ఏమైనాసరే, పాక్ నియంతలు దౌత్య మర్యాదలను ఎన్నడూ విడవాడరు;- అనుమతి నిరాకరించి అంతర్జాతీయ దౌత్యరంగ సూత్రాలను ఎంతో కష్టపడి అనుసరించారు.

వల్లకిలో పెళ్ళికొడుకులవలె, భారతీయ దేశద్రోహులిద్దరూ, 72 గంటలసేపు విమానంలో కూర్చున్నారు;- పాక్ ప్రభుత్వం తమాషా చూసింది;- వాళ్ళను నిర్బంధిస్తే తక్కిన ప్రపంచం సహిస్తుందా? పాక్ ప్రభుత్వాన్ని తీవ్రంగా అభిశంసిస్తుంది.

ఇంత స్వల్పవిషయానికి రగడదేనికని పాకిస్తాన్ నియంతలు ప్రశ్నిస్తున్నారు;- పాక్ విమాన ప్రయాణాలమీద విధించిన నిషేధాన్ని రద్దు చేయాలంటున్నారు;- మనకు మర్యాదలు నేర్పుతున్నారు.

నేరస్థులను వెంటనే మనకు అప్పగించాలని మన ప్రభుత్వం గట్టిగా హెచ్చరించింది;- దానికి యాహ్యాఖాన్‌గారి సమాధానం దౌత్యరంగ మర్యాదకు మచ్చుతునక;- వాళ్ళు తన ప్రభుత్వం అధికార పరిధిలో నివసించే పౌరులు కారట;- "కాశ్మీరి" పౌరులట;- అంచేత స్వేచ్ఛాజీవులట!!

తన దేశం పౌరులైతే సమస్యలేదు;- వాళ్ళు భారతీయులు;- దేశద్రోహులు;- అంతర్జాతీయ న్యాయసూత్రాల ప్రకారం వెంటనే అరెస్టుచేసి మన ప్రభుత్వానికి అప్పగించాలి.- అది కనీస దౌత్యరంగ మర్యాద;- పవిత్రవిధి;- వాళ్ళకు ఆశ్రయమిచ్చి రక్షిస్తూ మన ప్రభుత్వానికి నీతులు నేర్పడానికి ప్రయత్నిస్తున్న యాహ్యాఖాన్‌గారి సిగ్గుమాలిన ప్రవర్తనను ఏమనాలి?- అంతటితో ఆగినా బాగుండును. ప్రపంచంలోని వివిధ రాజ్యాధినేతలకులేఖలు వ్రాశారట; భారత-పాకిస్తాన్ సంబంధాలలో తీవ్ర పరిస్థితి ఏర్పడిందని ఫిర్యాదు చేశారట;- తమ విమానాలకు ప్రయాణానుమతి రద్దు చేయడం అన్యాయం, అక్రమం, అన్నారట.

ప్రపంచంలోని సభ్యదేశాలన్నీ పాకిస్తాన్ దుశ్చర్యను ఏవగించుకున్నాయి.-స్పష్టంగా బయటపడ్డాయి;- ఒక్క నిదర్శనం చాలును;- అంతర్జాతీయ పౌరవిమాన సంస్థ (అధికారిక పరిగణన ఉన్న సంస్థ), పాకిస్తాన్ ప్రభుత్వానికి లేఖ వ్రాసింది;-ద్రోహులను వెంటనే అరెస్టుచేసి విచారణ జరిపించాలని ఆదేశించింది;-విమానం లాహోర్‌లో దిగినట్లు తెలిసిన వెంటనే అలా హెచ్చరించింది.

అంతర్జాతీయ ప్రాతినిధ్య సంస్థ ఆదేశాన్ని నియంత యాహ్యాఖాన్ ధిక్కరించారు;- అంతకన్న నీతిబాహ్య ప్రవర్తన ఉంటుందా? నేరస్థులకు ఆశ్రయమిస్తున్న పాకిస్తాన్ పరిపాలకులు కూడా అంతర్జాతీయ నేరస్థులు;- వాళ్ళపట్ల ఔదార్యం మొత్తం భారతదేశానికి ప్రమాదకరమని ఢిల్లీ ప్రభుత్వం గ్రహించాలి;- నియంతలకు గుణపాఠం నేర్పి తీరాలి;- వాళ్ళతో బేరానికి దిగితే దేశప్రజలు ఇంక సహించరు;- ప్రజలలో ఉద్రేకం పెరుగుతున్నదని కేంద్రం గ్రహించి, న్యాయాన్ని సాధించాలి;- సమరస భావం గురించి మాట్లాడుతున్న పాక్ నియంతలు ఓం ప్రథమం తమ చిత్తశుద్ధి నిరూపించాలంటే, (1) వెంటనే ఇద్దరు దేశద్రోహులనూ మన ప్రభుత్వానికి అప్పగించాలి;- (2) మనకు కలిగిన తీవ్రనష్టానికీ, అమర్యాదకూ, పూర్తి పరిహారం చెల్లించి, తన ప్రవర్తనకు విచారిస్తున్నట్లు ప్రకటించాలి;-రెండు షరతులకూ పాకిస్తాన్ అంగీకరిస్తే మంచిది;- లేదా పాకిస్తాన్ విమానాలపైన విధించిన ఆంక్షను కొనసాగించాలి;- యథార్థాల చేత శీర్షాసనాలు వేయిస్తున్న పాక్ పరిపాలకుల ఆటలను సహించరాదు.

సమైక్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే తెలంగాణా ప్రజల అభివృద్ధి చెందగలదని వాదించడం అవివేకమని తెలంగాణా రాష్ట్రాన్ని కోరినన్నర తెలంగాణా ప్రజలు కోరుకుంటున్నారని పెద్దపల్లి నియోజకవర్గంలోని ఎన్నికల సభలో ప్రసంగిస్తూ ప్రజాసమితి అధ్యక్షుడు శ్రీ ఎమ్ చెన్నారెడ్డి అన్నారు

తెలంగాణాలోని 14 లోక్‌సభ నియోజక వర్గాలనుండి టి పి ఎస్ అభ్యర్థులు విజయం సాధించగలరని ఆయన ఆశాభావం వెలిబుచ్చారు

కరీంనగర్ నియోజకవర్గం అభ్యర్థి శ్రీ సత్యనారాయణరావును పెద్దపల్లి నియోజకవర్గం అభ్యర్థి శ్రీ తులసీరామ్‌ను గెలిపించవలసినదని ఆయన వోటర్లకు విజ్ఞప్తి చేశారు

* * *

ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు వాంఛను ప్రకటించే నిమిత్తం ప్రజాసమితి అభ్యర్థులందరినీ గెలిపించవలసినదని దళితవర్గాల లీగ్ అధ్యక్షుడు శ్రీ మల్లేశమ్ కార్యదర్శి శ్రీ డి లక్ష్మణ్‌రావు ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు

* * *

తెలంగాణాలోని 14 నియోజక వర్గాలలోను టి. పి ఎస్ అభ్యర్థుల విజయం ఖాయమని ఇటీవల తెలంగాణా అన్ని నియోజక వర్గాలలో పర్యటన చేసివచ్చిన విద్యార్థి నాయకులు శ్రీయుతులు వెంకటరెడ్డి, వీరన్న గోపాల్ ఒక సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు

* * *

తెలంగాణా ఉద్యమంలో విద్యార్థులు నష్టపడినంతగా ఏ వర్గం నష్టపోలేదనీ, ఈ ఎన్నికల సమయంలో తెలంగాణా ప్రజల అభీష్టాన్ని బ్యాలెట్లు పెట్టెల్ద్వారా ప్రకటించవలసి ఉన్నదని సికింద్రాబాద్‌లో ప్రజాసమితి అభ్యర్థి శ్రీ ఎమ్. ఎమ్. హాషిమ్ విజయయాత్రికోడ్న డేందుకుగాను వివిధ కళాశాలల విద్యార్థులు ఒక కమిటీని ఏర్పాటు చేసారు.

త్రికరణ శుద్ధిగా తెలంగాణా రాష్ట్రం ఏర్పాటుకోసం కృషి చేస్తున్న అభ్యర్థులనే ఈ ఎన్నికలలో గెలిపించాలని చందన్‌వాడి, గోషామహల్ ప్రజాసమితి ప్రధాన కార్యదర్శి శ్రీ బి దశరథరాజ్ ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేసారు.

* * *

నిజామాబాద్ నియోజకవర్గం నుండి పోటీచేస్తున్న విద్యార్థినాయకుని గెలిపించవలసినదిగా లాలాపేట జూనియర్ కాలేజీ విద్యార్థి సంఘం ప్రతినిధులు వోటర్లకు విజ్ఞప్తి చేసారు.

* * *

ఆదిలాబాద్ నియోజకవర్గంటి.పి.ఎస్. అభ్యర్థి శ్రీ కె వి. కిషన్‌రావుకు మద్దతును ప్రకటిస్తూ ఆదిలాబాద్ విద్యార్థికార్యాచరణ సమితి తీర్మానించినది

* * *

మహబూబ్‌నగర్ జిల్లా మక్తల్, వారాయణపేటలలో అధికార కాంగ్రెస్ కార్యకర్తల సమావేశాలలో రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ ఇబ్రహీం అలీ అన్వారీ, మార్కెటింగ్‌శాఖ మంత్రి శ్రీ రామచంద్రరావు కల్యాణి జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ కె. కె. రెడ్డి పనంగించారు.

అధికార కాంగ్రెస్ అభ్యర్థి విజయానికి తీవ్ర కృషి చేయవలసినదని వారు కార్యకర్తలకు సలహా ఇచ్చారు.

* * *

రాష్ట్రమన్న ఎన్నికలలో తెలంగాణా అభ్యర్థుల విజయానికి కృషిచేసేందుకు సుల్తాన్‌బజార్ నర్సింగ్ విద్యార్థులు నిన్న ఒక కమిటీని ఏర్పాటు చేసారు.

వ్యోమగాముల తిరుగు ప్రయాణం

(1వ పేజీ తరువాయి)

నిమిషానికి 150, మిచ్చెల్ గుండెపోటు వేగం నిమిషానికి 188 ఉండడంతో వారిని కంట్రోల్ రూమ్ విశ్రాంతి తీసుకోవలసినదిగా ఆదేశించినది

అయినప్పటికీ ఇంతకుపూర్వం చంద్రమండలంపై నడచిన నలుగురు వ్యోమగాములకన్న ఎక్కువ దూరం వీరు నడిచారు. వీరు మూడు వేల గజాల దూరం నడిచి తిరుగుముఖం పట్టారు

రెండున్నర గంటలసేపు సాగిన వారి నడకకాలంలో వారివెంట ఉన్న ట్యూబులలో అక్కడ సేకరించిన మట్టులను నింపుకున్నారు.

అనేక సందర్భాలలో తాము స్పర్శించిన రాళ్ళు విచ్చుకొంటున్నట్లు వారు కంట్రోల్ రూమ్‌కు తెలియజేసారు వారు అక్కడ లభించిన రాళ్లను వర్ణించిన తీరును పరిశీలించి బహుశ ఇవి చంద్రోపరితలంపై గల అతిప్రాచీన కొండలై ఉంటాయని 45వేల లక్షల ఏండ్లనాడు చంద్రుడు ఏర్పడినప్పుడే ఈకొండలు ఏర్పడిఉంటాయని స్పేస్ సెంటర్ భూగర్భ శాస్త్రజ్ఞులు అభిప్రాయపడ్డారు.

ఈప్రాంతాన్ని నిశితంగా పరిశీలించిన మీదట "ఇదంతా రాతిగుండ్లతో కప్పబడి ఉన్న ప్రాంతం" అని మిచ్చెల్ అన్నారు.

అసలు గోతులు లేకుండా ఇక్కడ పది గజాల చోటు ఉండిఉండదని షెపర్డ్ అన్నారు. చదునుగాఉన్న ప్రదేశమేలేదని ఆయన అన్నారు

ఇది "ఎజక్టా కవర్" అనే శిఖరం నుండి రాలిపడిన దుమ్ము రూపేణ ఏర్పడి నట్టిదని డాక్టర్ బ్రెట్ తెలియజేసారు

చాలా శిలలచుట్టూ ఉల్కాపాతం ధూళి ఉండిఉంటుందని ఆయన అన్నారు.

మేము పైకెత్తలేనంత పెద్దశిల దగ్గరగా పోతున్నాం" అని శ్రీ మిచ్చెల్ చెప్పారు. దానిపై పెద్ద గాజులాంటిది కప్పబడిఉన్నదని ఆయన అన్నారు .

వివిధ పన్నుల ద్వారా కేంద్రానికి 2098 కోట్ల ఆదాయం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6 (పి టి.ఐ.)

1970 సంవత్సరంలో ఆదాయంపన్ను కంపెనీల పన్ను, ఎక్సయిజ్ సుంకం కస్టమ్స్ డ్యూటీ ద్వారా కేంద్ర ప్రభుత్వానికి 2098 కోట్ల 70 లక్షల రూపాయలు ఆదాయం లభించినది. ఈ విధంగా ఆ సంవత్సరంలో బడ్జెట్‌లో అంచనామొత్తం దాదాపు పూర్తిగానే వసూలైనది.

కాటేరువద్దప్రమాదంలో ఒక స్త్రీ మృతి

రాజమండ్రి, ఫిబ్రవరి 6 (పి టి.ఐ)

ఇక్కడికి సమీపంలోని కాటేరులో ఒక పొలంవద్ద పనిచేస్తున్న ఇద్దరు స్త్రీలు ప్రమాదవశాత్తు ఒక జీప్ కింద పడిన సంఘటనలో దాలమ్మ అనే స్త్రీ వెంటనే మరణించింది. లక్ష్మీనారమ్మకు బలమైన గాయాలు తగులగా ఆమెను ప్రభుత్వ ఆస్పత్రిలో చేర్చారు.

సోషలిజం సాధనకు ప్రాణ త్యాగానికైనా సిద్ధమే: ప్రధాని ఉద్ఘాటన

రాయ్‌గంజ్, (పశ్చిమ దినాజ్‌పూర్) ఫిబ్రవరి 6 (పి టి ఐ)

ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ నేడిక్కడ ఒక ఎన్నికల ప్రచారసభలో మాట్లాడుతూ సోషలిజంకోసం అవసరమైతే ప్రాణత్యాగానికైనా తాను సిద్ధమేనని ప్రకటించారు

అభివృద్ధి నిరోధక శక్తుల బారినుండి పేద ప్రజలను కాపాడడానికి అధికార కాంగ్రెసుకు అండగానిలిచి సమైక్యశక్తిని పదర్శించాలని ఆమె ప్రజానీకాన్ని ఉద్బోధించారు.

ఆమె సభకు సుమారు 3 లక్షల మంది హాజరైనారు.

శాంతియుత పద్ధతుల ద్వారానే సోషలిజం సాధన సాధ్యపడగలదని ఆమె అన్నారు

పత్రికావాల విమర్శలకు సమాధానమిస్తూ భారత దేశంలో ఉన్నంత వాక్స్వాతంత్ర్యం పత్రికా స్వాతంత్ర్యం మరే దేశంలోను లేదని ఆమె అన్నారు

జనసంఘాన్ని ప్రధానంగా విమర్శిస్తూ మతవిద్వేషరహితమైనరాజ్యాన్ని ఏర్పాటు చేస్తామని మెనిఫెస్టోలో చెప్పుకోవడమే గాని ఆచరణలో అందుకు పూర్తి విరుద్ధంగా వ్యవహరిస్తున్నదన్నారు రాష్ట్రీయ స్వయం సేవక సంఘంతో సన్నిహిత సంబంధం కలిగిఉన్న పార్టీ మత విద్వేషరహితమైన పార్టీ ఎలా కాగలుగుతుందని ఆమె ప్రశ్నించారు

అర్ధాంతర ఎన్నికలలో బహుముఖ పోటీలు

(1వ పేజీ తరువాయి)

రామయ్య

అనంతపూర్: నీలంసంజీవరెడ్డి (ప్రతిపక్షకాంగ్రెస్) అంతోనిరెడ్డి (అధికార కాంగ్రెస్)

హిందూపూర్: వి. జయ్యపరెడ్డి, డి. కె. లక్ష్మీనారాయణగుప్త, నాగప్ప, వి రవీంద్రరెడ్డి (ప్రతిపక్ష కాంగ్రెస్)

రాజంపేట:యశోదారెడ్డిచింతలకృష్ణప్ప నాగశేషగిరిరావు

కడప: వి. రామిరెడ్డి, వై. ఈశ్వరరెడ్డి

చిత్తూరు: ఎస్. వి చెంగల్‌రామనాయుడు, వి. నర్సింహారెడ్డి.

తిరుపతి: టి. బాలకృష్ణయ్య.

నరసరావుపేట: సుద్దినుదర్శనం, మద్దిబహార్‌లాల్, కె శశిరామారావు, ఎం. ఇన్నయ్య, వై చిన్నవరసింహారావు.

గుంటూరు: వేమూలపల్లి శ్రీకృష్ణ వి. గంగాధరరావు, కొల్లా చెంచయ్య.

విజయవాడ: డాక్టర్ కె.ఎల్. రావు, డి. సుబ్బరాజు. దంటుకృష్ణమూర్తి, దాసరి బాగభూషణం, ఎ. రాజయ్య,

మచిలీపట్నం: యం వెంకటస్వామి, కె. వెంకటేశ్వర రావు, ఎ. గోపాలరెడ్డి. ఆర్. శ్రీ గిరి కె. ఆర్. శర్మ, చొప్పరపాటు.

గుడివాడ: హెచ్.ఆర్. కాయోజిరావు, నాగన్న, ఎం. అంకినీడు, బి. జగపతి రావు.

అమలాపురం: పి. గోపాలకృష్ణ

రాజమండ్రి: ఎస్ బి.పి. వట్టాలిరామారావు, డి సుబ్బారావు, డి ఎస్. రాజు వి. ముత్యాలరావు చిట్టూరిప్రభాకరచౌదరి.

కాకినాడ: ఎం. సంజీవరావు

నర్సాపూర్; ఎం టి. రాజు, సి.హెచ్. ఎస్ వి పి. మూర్తిరాజు

ఏలూరు: కొమ్మారెడ్డి సూర్యనారాయణ పి. శ్రీరామచంద్రరావు, ప్రత్తిశేషయ్య, వి. వెంకటనారాయణ, వి వి. తిలక్, ఎం, వి. ఎస్. కవర్తి

బొబ్బిలి: జె. బుచ్చివెంకటపతిరాజు.

అనకాపల్లి: వి వి రమణ, (స్వతంత్ర కె వి. రామేశం.

భద్రాచలం: పి. బాలరాజు, డి. రాధాబాయి, పి. బాలరాజు, వి. తాజే రమణారావు (ప్రతిపక్ష కాంగ్రెస్)

విశాఖపట్నం: పి. వి. జి రాజు

నిజాంపాదాబాద్: కె ఎల్ నారాయణ (అధికారకాంగ్రెస్) సత్యనారాయణ (అధికారకాంగ్రెస్ రమ్మీ) పి జెకానంద, (ఇండిపేండెంట్) పి. వి రంగారావు (ఇండిపెండెంట్)

హైదరాబాద్: రాయనం వెంకటరావు (ఇండిపెండెంట్) అబ్దుల్‌మజీద్‌ఖాన్ (ఇండిపేండెంట్) మహమ్మద్ ముహరుద్దీన్ (మైనారిటీస్ అండ్ లేబర్‌పార్టీ)

కావలి: ఆర్. దశరథరామిరెడ్డి (ప్రతిపక్షకాంగ్రెస్) పి. వెంకటరెడ్డి (అధికార కాంగ్రెస్) జి. ఎర్రమందారెడ్డి (మితవాద కమ్యూనిస్టు) కె. కన్నయ్య (ఇండిపెండెంట్)

ఒంగోలు: ఎస్. బెంజమిన్ (ఇండిపెండెంట్)

కలకత్తా; పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి శ్రీ అజయ్ ముఖర్జీ మిర్జాపూర్ జిల్లాలోని తామ్‌లుక్ అసెంబ్లీ నియోజకవర్గానికి నామినేషన్ దాఖలు చేసారు.

శ్రీ ముఖర్జీ బారానగర్‌నుండి శ్రీజ్యోతి బాసుతోకూడా పోటీ చేస్తున్నారు. అయిన అక్కడ ఈనెల 9న నామినేషన్ దాఖలు చేస్తారు.

న్యూఢిల్లీ హర్యానాలోని గురుగావ్ నియోజకవర్గంలో ప్రఖ్యాత భారత క్రికెట్ క్రీడాకారుడు లాలా అమర్‌నాథ్ మరో క్రికెట్ క్రీడాకారుడు మన్సూర్ అలీఖాన్ (పటౌడీ నవాబు)తో పోటీ విరమించుకున్నారు.

మన్సూర్ అలీఖాన్‌తోపోటీకి కాంగ్రెస్ పార్టీ తయాబ్ హుస్సేఖాన్‌ను నిర్బంధించడంతో సంతృప్తి చెంది తాను పోటీ నుండి విరమిస్తున్నానని ఆయన ప్రకటించారు ఈ నియోకజవర్గంలో బి. కె. డి. అభ్యర్థిగా తింక్‌రాజ్ ఓబ్రాయ్ పోటీ చేస్తారు

పూనా: కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ వై బి. చవాన్ పోటీచేస్తున్న సతారా నియోజకవర్గంలో త్రిముఖ పోటీ ఉంటుంది.

పెజంట్ అండ్ వర్కర్స్‌పార్టీఅభ్యర్థి శ్రీ కె పి పవార్. ఇండిపెండెంట్ అభ్యర్థి శ్రీ పి. కె బొరాటే అయనతో పోటీ చేస్తున్నారు

న్యూఢిల్లీ: దక్షిణ ఢిల్లీ నియోజకవర్గంలో అధికార కాంగ్రెస్ నాయకుడు శ్రీ శశిభూషణ్ తమ నామినేషన్ దాఖలు చేసారు. ఇక్కడ జనసంఘ్ నాయకుడు శ్రీ బలరాజ్ మధోక్ ఆయన ప్రధాన ప్రత్యర్థి.

పాట్నా:బీహారులోని నాలుగు లోక్‌సభ సీట్లకు ఎన్నికల సర్దుబాట్లపై పి ఎస్.పి. మితవాద కమ్యూనిస్టుపార్టీల మధ్య అంగీకారం కుదిరింది

మోతీహారి, పూర్ణియా నుండి మితవాద కమ్యూనిస్టుపార్టీ, పూర్ణియా, జెహ్నాబాదులనుండి పి. ఎస్. పి తమ అభ్యర్థులను ఉపసంహరిస్తాయి

దక్షిణ బొంబాయి నియోజక వర్గంలో ఎస్ ఎస్ పి నాయకుడుఅర్జిపెర్నాండెజ్‌కు నావల్‌కాంత్ (ఇండిపెండెంట్) ఎస్ ఎస్. తైలాస్ (అధికార కాంగ్రెస్) ప్రధాన ప్రత్యర్థులు.

ఈశాన్య బొంబాయి నియోజకవర్గంలో సైనికదళాల మాజీ ప్రధానాధికారి జనరల్ కరియప్పకు అధికార కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ కె ఎం. కులకర్ణి, జనసంఘ్ అభ్యర్థి శ్రీ ఎం. ఎస్ అగస్కర్, పోటీ చేస్తున్నారు

జైపూర్: రాజస్థాన్‌లో మొత్తం 28లోక్‌సభ స్థానాలకు 129 మంది అభ్యర్థులు పోటీ చేస్తున్నారు

బొంబాయి: దక్షిణ బొంబాయి నియోజకవర్గంలోని 16 మంది అభ్యర్థులలో అధికార, కాంగ్రెస్, ఎస్. ఎస్ పి అభ్యర్థులుపోగా మిగతా 14 మందికి ఎన్నికల చిహ్నాలు కేటాయించడం రిటర్నింగ్ ఆఫీసర్‌కు సమస్య అయింది. ఆయనవద్ద 18 చిహ్నాలే ఉన్నాయి

బొంబాయి: పూనా నియోజకవర్గంలో అధికార కాంగ్రెసు నాయకుడు శ్రీమోహన్ ధారియాతో జనసంఘ్, ఎస్ ఎస్ పి. శివసేన, రిపబ్లికన్ పార్టీల అభ్యర్థులు పోటీ చేస్తున్నారు.

బరేలీ నియోజకవర్గంలో కేంద్ర నరవరాశాఖ మంత్రి శ్రీ ఖాదిల్కార్‌తో, ప్రతిపక్ష కాంగ్రెస్, ప్రెంజర్స్ అండ్ వర్కర్స్‌పార్టీ, అభ్యర్థులు మరి ముగ్గురు ఇండిపెండెంట్లు పోటీ చేస్తున్నారు.

విమానం ప్రేల్చివేతపట్ల నిరసన ప్రదర్శనలు

(1వ పేజీ తరువాయి)

టనకు నిరసనగా బంటవగరాలోని హైస్కూళ్ల విద్యార్థులు పదర్శనలు తీశారు గింపులు జరిపి పాకిస్తాన్ అధ్యక్షుడు యాహ్యాఖాన్ దిష్టిబొమ్మను తగులబెట్టారు

విద్యాసంస్థలలో బాలబోట్ల బహిరంగ సభలు జరిపి విద్యార్థి నాయకులు పాకిస్తాన్ చర్యను ఖండించారు.

దేశరక్షణకై ఎటువంటి త్యాగానికైనా సిద్ధపడతామని విద్యార్థులు ప్రతిజ్ఞచేస్తూ భారత ప్రభుత్వం ఈ విషయంలో కఠిన చర్యలు తీసుకోవాలని దుండగులను భారతదేశానికి ఒప్పగించేందుకు, విమానం ప్రేల్చి వేసినందుకుగాను నష్టపరిహారం చెల్లించేందుకు పాకిస్తాన్‌పై ఒత్తిడి తేవాలని భారత ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

కలకత్తా

కలకత్తాలో పాకిస్తాన్ డిప్యూటీ హైకమిషన్ కార్యాలయం ఎదుట నేడు వేలాదిమంది ముస్లిమ్ యువకులు నిరసన ప్రదర్శన జరిపారు అతరువాత అక్కడే యాహ్యాఖాన్, భుట్టో బుట్టబొమ్మలను తగులబెట్టారు.

బరోడాలో కల్లోలిత ప్రాంతంలో విధించిన కర్ఫ్యూను నేడు మధ్యాహ్నం రెండు గంటలపాటు తొలగించారు

బరోడాలో శాంతిస్థాపనకై నగర ప్రముఖులు పాదయాత్రలు జరిపారు. నిన్న రాత్రి కత్తిపోటుకు గురియైన ఒక వ్యక్తి నేడు మరణించాడు.

కరాచీలో భారత హైకమిషన్ ఎదుట ప్రదర్శన జరుపడానికై వచ్చిన పాకిస్తానీల ఊరేగింపును పాక్ పోలీసులు నేడు చెదరగొట్టారు.

యాహ్యాఖాన్ మొర

భారత భూభాగంపై పాకిస్తాన్ విమానాల రాకపోకలపై భారత ప్రభుత్వం నిషేధం విధించడంద్వారా భారత పాక్ సంబంధాలు క్లిష్టపరిస్థితిని చేరుకోవడాన్ని వివిధ దేశాల దృష్టికితెస్తూ పాకిస్తాన్ అధ్యక్షుడు యాహ్యాఖాన్ నేడు ఈ దేశాల అధిపతులకు లేఖలువ్రాసినారని తెలిసినది

పాకిస్తాన్ విమానాలు భారతదేశం మీదుగా వెళ్లడంపై నిషేధాన్ని తొలగించాలన్న పాకిస్తాన్ అభ్యర్థనకు భారత ప్రభుత్వం నేడు సమాధానమిస్తూ విమానాన్ని ధ్వంసం చేసినందుకు నష్టపరిహారం చెల్లించి ఈ విమానాన్ని బలప్రయోగంతో లాహోర్‌కు మళ్లించుకొని వెళ్లిన దుండగులను తిరిగి అప్పగిస్తే తప్ప పాకిస్తాన్ అభ్యర్థనను పరిశీలించడానికి వీలులేదనిభారత ప్రభుత్వం నేడు స్పష్టం చేసినది.

అంతర్జాతీయ విమానయాన సంస్థ ప్రకటన

ఐక్యరాజ్యసమితి భారత విమానాన్ని పాకిస్తాన్‌కు మళ్లించుకొనివెళ్లి అక్కడ పేల్చివేసిన దుండగులపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని అంతర్జాతీయ పౌర విమానాయాన సంస్థ గత మంగళవారం నాడు పాకిస్తాన్‌ను కోరినట్టు ఈ సంస్థ అధికార ప్రతినిధి చెప్పారు.

భారత విమానాన్ని బలప్రయోగంతో లాహోర్‌కు మళ్లించుకొని వెళ్లడమే గాక అక్కడ బుద్ధిపూర్వకంగా పేల్చివేయడం పాకిస్తాన్ ప్రభుత్వం సహాయం లేకుండా జరిగిందనడం తప్పని ఐక్యరాజ్యసమితికి భారత రాయబారి సమర్‌సేన్ తెలియజేశారు.

అనంతపురం, కాకినాడ ఇంజనీరింగ్ కాలేజీలో పోస్టుగ్రాడ్యుయేట్ కోర్సులు

హైదరాబాద్, ఫిబ్రవరి 6 (ఎ ఎన్.ఎన్)

వచ్చేజూలై 1 నుండి అనంతపురం, కాకినాడ ఇంజనీరింగ్ కళాశాలలో పోస్టుగ్రాడ్యుయేట్ కోర్సులు ప్రారంభించేందుకు కేంద్రప్రభుత్వం అనుమతించిందనిసాంకేతిక డైరెక్టర్ డాక్టర్ బి. ఆర్. దాస్ చెప్పారు.

ఈ కోర్సుల వ్యవధి రెండు సంవత్సరాలు. ప్రతి కోర్సులోను 10 మంది విద్యార్థులను చేర్చుకుంటారు. బి ఇ పాసైన విద్యార్థులను మాత్రమే ఈ కోర్సులో చేర్చుకుంటారు.

ఈ కోర్సులలో చేర్చుకున్న ప్రతి విద్యార్థికి నెలకు 250/- రూపాయల ఉపకార వేతనం చెల్లిస్తారు.

తాజా జిల్లా గౌరవ మేజిస్ట్రేటుగా సహ సబుద్ధే నియామకం

కాజా, ఫిబ్రవరి 6 (యు ఎన్ ఐ)

తూర్పు పాకిస్తాన్‌లోని కాజాజిల్లాలో ప్రముఖ వక్త రచయిత శ్రీ ఎస్.ఎమ్. సహ సబుద్దేను గౌరవ మేజిస్ట్రేటుగాఆర్థిక ప్రభుత్వం నియమించింది

మరాఠీ వక్తకా వరవల్‌లో ప్రముఖ నక్కుడైన శ్రీ సహ సబుద్దే నేరాలకు సంబంధించిన వార్తలను సేకరించే ప్రముఖ వక్తిగా ప్రతినిధి స్వర్గీయ నీలకంఠ్ జీవితంపై ఒక గ్రంథాన్ని రచించారు

కాజాలోని మరొక ఐదుగురిని కూడా గౌరవ మేజిస్ట్రేటులుగా నియమించారు శ్రీ ఎ. ఆర్ కాజావాలా శ్రీ ఎస్ ఐ

ఆంధ్రభూమి వివిధ వార్షికోత్సవ సంచిక

ఆదివారం 7-2-1971

ఆందోళికలూ-శాపగ్రస్తులూ

పార్వతీశం విసురుగా అన్నాడు. "ప్రేమించడానికి చాలా నేర్పు ఉండాలి."

"నాకు యీ కాలం ప్రేమపీద అట్టే నమ్మకంలేదు." అన్నాడు వెంకటేశం"

"చలేరా లోకంలో అందరూ నీ నెర జాణ లాంటివాళ్లే వుంటారేమిట," వాళ్ళ మాటలకు రాజారావు ముఖం చిన్నబుచ్చుకోవడం చూసి నేనే అన్నాను

దాల్లో నడుస్తున్నప్పుడు అమ్మాయిలను చూసి వీళ్ళు పైవిధంగా వాగటం నాకు రుచించలేదు తాను అందగాడని కూడా పార్వతీశం నమ్మకం విధిలో నడుస్తున్న ప్రతిఅమ్మాయీ తనను తప్పకుండా చూస్తుందని.తనందే అమ్మాయిలు పడి చస్తారని అడిగాక తాను కేవలం అమ్మాయిలను ప్రేమించడానికే పుట్టానని అతడి అహంకారాలూవుంది

"ఒరే నన్నాసీ! ప్రేమించడమెలాగో నీకు తెలుసా?" హోటల్లో కాఫీతాగుతుండగా పార్వతీశం అడిగేడు.

ఏమనాలో తోచలేదు. మాయింటికడుతుగావుండే రాజ్యం నన్ను వదే వదే కూస్తుంది. వాళ్ళ దాబామీద నిల్చుని అమర్యాదగా సారినవ్వింది కూడాను. అది ప్రేమని ఎలా నిర్ణయించుకోవాలి? ఓసారి ఆ అమ్మాయి మా యిల్లొకివస్తే "మాదమ్మా ఒంటరిగా ఎక్కడికీ వెళ్ళకూడదు. ఫలానా అమ్మాయి తిరుగుబోతు అని ఎవరేనా అన్నారంటే మీవాళ్ళు నీకు సంబంధాలు చూడలేక అవస్థపడాలి. మెత్తగా చివాట్లుపెట్టి ఆ పిల్లను సాగనంపింది మా అమ్మ. ఆ సమయంలో అమ్మ మీద కోపమొచ్చిన మాట నిజమే కాని, తీరిగ్గా ఆలోచిస్తే తెలిసింది ఆడపిల్లకు పెళ్ళి చేయడం ఎంత తెలికో అని.

పార్వతీశం నాకు స్నేహితుడు నేనూ అతను ఎన్నో విషయాల్లో నమవుజ్జీవులమే అని చెప్పుకోవాలి కాని రొమాన్స్‌లో మాత్రం వాడికి వందమార్కులైతే నాకు అయిదుకూడా రావు శ్రీ కృష్ణ పరమాత్మతో పోటీ చేయాలని వాడి ఏకైకవాంఛ

అతడి మహాపురుషుడైన పార్వతీశం చేసిన ప్రశ్నకు నేను తొందరగా జవాబియ్యలేక పోయాను.

'నీకీజన్మలో తెలీదు' హేళనగా నవ్వి "లలితను" చేజిక్కించుకున్నాను. పెద్ద కార్య సాధకుడి పోజు పటిసి అన్నాడు 'ఎలా' అని అడుగుతానని వాడు ఊహించి ఉంటాడు. ఆ కుతూహలం వాడి మొహంమీద స్పష్టంగా కనిపిస్తూనేవుంది

నేనేమీ అడగలేక పోయేసరికి నిరుత్సాహపడిపోయాడు లావుంది మొహం ముడిచేసుకున్నాడు. ప్రేమించడం నాకీ జన్మలో తెలీదాయె నేనెందుకు అడగాలి.

ముఖ్యమైన విషయం ఏమిటంటే లలిత అనబడే త్రిలోక సుందరికైన ఎలాంటి వార్తలు ప్రచారంలో ఉన్నాయో నాకు తెలుసు కాని సినిమాల్లో కనిపించే జిన లోల్లా బ్రిగేడా కాకెర్టరుకు ప్రతిరూపంగా ఆమెను వూహించుకున్నా ఫరవాలేదు. అలాంటి లలితాదేవి వీడిని వల్లో వేసుకుందో లేక వీడే ఆమె వలలో పడ్డాడో

కథానిక

తెలీదు కాని వీళిద్దరు ప్రేమికులు అయ్యారని తెలుసుకోగలిగాను

ఇదికూడా మామూలు ప్రేమేనా లేక పెళ్ళిలాంటి ఆలోచనలు పెట్టుకున్నారా? రాజారావు వెంటనే అడిగేశాడు. ఆడవాళ్ళను పార్వతీ ఏ మనస్తత్వంతో ప్రేమిస్తాడో మా అందరికి బాగా తెలుసు కాబట్టి వాడి ప్రశ్నలో అనభ్యత తోచలేదు.

"పిచ్చిరాజా, పెళ్ళి ఆదర్శప్రేమకు అందుబాటులో వుండదు. అంతేకాదు. పెళ్ళిని దైవమే నిర్ణయిస్తాడని నీకు తెలియదూ?" పార్వతీశం జవాబిచ్చాడు.

"నువ్వీజన్మలో బాగుపడవు" వెంకటేశం తన హృదయంలో దాచుకున్న నీసుమెత్తు అసూయను బయటపెట్టేశాడు.

అందరం ఒక్కచోట చదువుకున్నాం, పెరిగాము. చదువుకునే రోజుల్లో మాజట్టును చూస్తే విన్‌సాల్ లాంటి మహాధి తెలీదు కాని పీళిద్దరు ప్రేమికులు అయ్యారని తెలుసుకోగలిగాను

ఇదికూడా మామూలు ప్రేమేనా లేక పెళ్ళిలాంటి ఆలోచనలు పెట్టుకున్నావ



లంసా
చాకొలెట్ టీ
లూసా
స్పెషల్ టీ

ఒకసారి పయత్నించి
రుచి చూడండి
మళ్లీ వదలి పెట్టరు

నీలగిరి టీ ఎంపోరియం
మొజంజాహీ మార్కెట్, హైదరాబాద్

భారత తంతి తపాలాశాఖ

ఆంధ్రా సర్కిల్

హెలికామ్, అకౌంట్స్ కేడర్‌లో టైమ్‌స్కేల్ క్లర్క్స్‌గా నియమించబడుటకు దరఖాస్తులు కోరబడుచున్నవి వేతనము రూ 110-4-150-5-175-ఇబి-6-205 ఇబి-7-240 మరియు కేంద్రప్రభుత్వోద్యోగులకుగల అలవెన్సులు.

2. మొత్తం ఖాళీలు 8 వీటిలో ఒకటి షెడ్యూలు జాతులకు కేటాయించబడినది మిగతా రెండు కేటాయింపులేనివి.

3 ఆంధ్రా సర్కిల్‌లోని ఇంజనీరింగ్ డివిజనులలో అభ్యర్థులను ఎప్పటికైనను బదిలీ చేయవచ్చును.

4 వయస్సు: 1 జూలై 1970 తేదీనాటికి 18 సం. తక్కువగానీ, 28 సం.లు హెచ్చుగానీ ఉండరాదు గరిష్ఠవయో పరిమితి షెడ్యూల్డు జాతులు/వర్గాలు. ఎక్స్ సర్వీస్‌మెన్, వలస వచ్చిన స్వదేశీయులు మరియు దరఖాస్తు ఫారములో వివరించిన మరికొన్ని వర్గాల అభ్యర్థులకు మినహాయించబడును

5. విద్యార్హతలు: ఎట్టి రాష్ట్ర ప్రభుత్వ బోర్డుగానీ. లేక యూనివర్శిటీగాని నిర్వహించిన మెట్రిక్యులేషన్ పరీక్ష లేక దానికి సమాన అర్హతగాని కలిగియుండవలెను. ఎస్.ఎస్.సి లో ఉత్తీర్ణులైనవారు కూడా అర్హులు కాని హైయ్యర్ సెకండరీ సర్టిఫికెట్స్ స్కూల్స్‌లో 11వ. తరగతి ఉత్తీర్ణులైనవారు అర్హులు కాజాలరు పరీక్షల మార్కుల శాతమును, ఉన్నత తరగతులకు అర్హత గల బోనస్ మార్కులను, స్పోర్ట్స్ అర్హతలను బట్టి నియామకము జరుగుతుంది.

6. అభ్యర్థులతో ఉత్తర ప్రత్యుత్తరములు జరుపబడవు నియమితులయిన అభ్యర్థులకు మాత్రమే ఫలితములు తెల్పబడును.

7. దరఖాస్తుఫారముల జి పి వో మరియు ఆంధ్రా సర్కిల్‌లోని అన్ని హెడ్ పోస్టాఫీసులలో 2-3-1971 వరకు ఉచితముగా పొందవచ్చును పోస్టు ద్వారా అవి పంపబడవు.

8. పూర్తి చేయబడిన దరఖాస్తు ఫారములు, అవసరమైన ప్రతులతోపాటు వేరుగా. లేక సమీపమున గల ఎంప్లాయిమెంట్ ఎక్స్‌ఛేంజ్ ద్వారా లేదా ప్రభుత్వోద్యోగులైన పక్షంలో తమ కార్యాలయాధిపతుల ద్వారా మా కార్యాలయానికి 6-3-1971 తేదీలోగా అందజేయవలెను దరఖాస్తులు పుల్ స్కేల్ సైజులో టైపుచేసినవి లేక చేతి వ్రాతవి కూడా స్వీకరించబడును అవసరమైన ప్రతులు దరఖాస్తుతోపాటు పంపకుండా విడిగా పంపిన పక్షంలో స్వీకరించబడవు. లోపములుగల మరియు నిర్ణీత తేదీ తరువాత అందిన దరఖాస్తులు కూడా తిరస్కరించబడును.

9. గత రిక్రూట్‌మెంటులో గ్రూపువారీగా చివరి అభ్యర్థి యొక్క మార్కులను అభిలాషగల అభ్యర్థుల కొరకు ఈ దిగువ తెల్పుచున్నాము.

అవేలబిలిటీ గ్రూప్‌లో	చివరి	అభ్యర్థి:	76 8%
షెడ్యూలు జాతుల	"	"	72.6%
షెడ్యూలు వర్గాల	"	"	67.9%
ఎక్స్‌సర్వీస్‌మెన్	"	"	52 8%

పోస్టుమాస్టర్ జనరల్
ఆంధ్రా సర్కిల్
హైదరాబాద్-1

davp Z10 (707)/70.

నమ్మకమైన చికిత్స

కడుపు నొప్పులు మూర్ఛలు చర్మ వ్యాధులు పురుషుల నరములు బలహీనత స్త్రీల ప్రదర వ్యాధులు ఉబ్బసమునకు ప్రత్యేక చికిత్సా నిపుణుడు "నాడీ నవీన డా॥ ఏ ఆర్ ప్రసాద్" బి ఎ యం.యస్. ఈ క్రింది విధముగా క్యాంపులేసి రోగులకు మందులనివ్వగలరు.

హైదరాబాద్ : నియోమైనూర్ కేఫ్, నాంపల్లి
ఫిబ్రవరి 7 తేదీ
కరీంనగర్ : ప్రకాశ్‌లాడ్జి 8, 9 తేదీలు
వరంగల్ నటరాజ్‌లాడ్జి 10, 11 తేదీలు
ఖమ్మం మైనూర్ కేఫ్ 12, 13 తేదీలు
విజయవాడ : మోడరన్ కేఫ్, గవర్నరుపేట 14 15 తేదీలు

రవీంద్ర సర్సింగ్ హోం
(రిజిస్టర్డు)
వీరాల, ఒంగోలు జిల్లా (ఏ పి)



వాయిదాలపైన
ట్రాన్సిస్టర్
నేషనల్ జెమ్
3బ్యాండ్ ఆల్‌వర్డ్
పోర్టబుల్ ట్రాన్సిస్టర్ ధర: రూ. 166-/
నెలకు రూ. 10/- చెల్లించు వాయిదా పద్ధతిపై ప్రతి గ్రామానికి, పట్టణానికి పంపబడును
ఇంగ్లీషులో మాకు వ్రాయండి :
A.E. CORPORATION
POST BOX No 2117;
DELHI-7



ROLLING SHUTTERS
(ఫ్యాక్టరీ నం. 48 నవశక్తినగర్.)
హైదరాబాద్ 18 ఫోన్: 39039
ఆఫీసు 1-7-378 బజార్
హైదరాబాద్-20 ఫోన్: 72316

నష్టంకల్గించే చీడలు తెగుళ్లను ఆపి
కూరగాయలను పండించడంలో
ఎక్కువ లాభం పొందండి

తక్కువ విషప్రమాణం వున్న లెబేసిడ్‌ను స్ప్రేయర్లుతోగాని
మిస్టుబ్లోయర్లతో గాని చల్లండి

లెబేసిడ్
పారాన్ని పీల్చే, కొరికితినే, నమిలే పురుగులను నాశనం చేస్తుంది.

డిప్టెరెక్స్ యస్‌పి
అతి కష్టమైన లద్దె పురుగులను కూడా వెంటనే చంపుతుంది.



లోనకాల్
సాధారణంగా వచ్చే ఫంగస్ రోగాలనుండి రక్షణ యిస్తుంది.



ఎప్పుడునూ తక్కువ ప్రమాణంగల
లెబేసిడ్, లోనకాల్, డిప్టెరెక్స్ యస్‌పిలను
ప్రతి ప్యాక్‌తో వుండే కరపత్రాన్ని చదివి వాడండి.

లెబేసిడ్, లోనకాల్, డిప్టెరెక్స్ మందులు మేలైన, ఆరోగ్యకరమైన కూరగాయలనిచ్చును. మీరు నమ్మండి. ఇవి

BAYER
నాణ్యతగల బేయర్
క్రిమిసంహారక మందులు

4/172 (760)

ఈవారం గ్రహఫలం

7-2-1971 నుండి 13-2-1971 వరకు

రచన:- ప్రొఫెసర్ మూర్తి, ఎం. ఏ., మానేజింగ్ డైరెక్టర్, ది ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అస్ట్రాలజీ (రిజిస్టరు), చిక్కడపల్లి మెయిన్‌రోడ్, హైదరాబాద్-20

మేషం

(అశ్వని, భరణి, కృత్తిక 1)

మీ ఆర్థిక స్థితినిగూర్చి మీరీ వారంలో ఏ మాత్రమూ చింతించవలసిన పనిలేదు ఈ వారపు ఆద్యంతాలలో మీ చేతికి అధికమైన మొత్తాలలో డబ్బు అందుతుంది వారమధ్యంలో ఖర్చులు ఎక్కువగా ఉన్నా మీరీ వారాంతానికి తగినంత ఎక్కువ మొత్తాన్నే నిలువచేసుకొనగల్గుతారనిచెప్పవచ్చు మీ వృత్తి వ్యాపార ఉద్యోగాలలో త్వరితమైన అభివృద్ధి సాధింపబడగల్గుతుంది కోర్టుకు సంబంధించిన విషయాలూ, స్పెక్యులేషనూ ఈ వారాంతంలో మీకు విజయాన్ని సాధించి పెట్టగల్గుతాయి. మీ కుటుంబ వాతావరణం ఈ వారంలో మీకు తప్పక మనశ్శాంతినీ ఉత్సాహాన్ని అందజేయగల్గుతుంది, మీ బంధుమిత్రులూ, మీ కుటుంబమందలి వ్యక్తులూ మీలే తమ సహకారాన్ని తప్పక అందజేస్తారు. వార మధ్యంలో మాత్రం మీ పిల్లల ఆరోగ్యం విషయంలో జాగ్రత్త అవసరం మీరీ వారంలో తలపెట్టుకున్న కార్యక్రమాలు చాలా భాగం ఈ వారపు ఆద్యంతాలలో విజయవంతంకాగల్గుతాయి ఉన్నత స్థాయిగల మీ మిత్రుల సహాయ సహకారాలు మీకు పూర్తిగా లభిస్తాయి. మీ ఆరోగ్యం సంతృప్తికరంగానే ఉంటుంది

వృషభం

(కృత్తిక 2 3, 4, రోహిణి, మృగశిర 1, 2)

మీ కుటుంబ వాతావరణం సర్వసాధారణంగా మీకు మనశ్శాంతినీ, ఉత్సాహాన్నీ అందజేయగల్గుతుంది ఈవారపు ప్రథమార్థంలో మీ గృహానికి అతిథులు విచ్చేయటము మీరు వారిని ఎంతగానో ఆదరించి వారి మన్ననకు పాత్రులు కాగల్గటమూ సూచించబడుతున్నాయి మీరీ వారంలో ఏమ్యుఖ్య కార్యక్రమాలు తలపెట్టుకున్నా వాటిని ఈ వారపు ప్రథమార్థంలో నిర్వహించ ప్రయత్నించటం మంచిది ద్వితియార్థం మీకంతగా అనుకూల పరిస్థితులను ఏర్పాటు చేయలేకపోవచ్చు. మీరు మీ ఆశయసిద్ధికై నిర్విరామంగా కృషి చేయవలసి యుంటుంది. మీ ఆరోగ్యం మాతం సంతృప్తి నీయగలదిగానే ఉంటుంది. మీ ఆర్థికస్థితి ఈ వారంలో మీకు సంతృప్తినీయగలదిగానే ఉంటుందని చెప్పవచ్చు. ఈ వారపు ప్రథమార్థంలో మీ చేతికి అధికమైన మొత్తాలలో డబ్బు అందుతుంది ఖర్చులుకూడా అధికంగానే ఉన్నప్పటికి మీరీ వారాంతానికి ఏ కొంత మొత్తాన్నయినా నిలువచేసుకొనగల్గుతారనే చెప్పవచ్చు. మీ వృత్తివ్యాపార ఉద్యోగాలు అభివృద్ధికరంగానే సాగిపోతాయి. కోర్టుకు సంబంధించిన విషయాలు స్పెక్యులేషనూ ఈ వారపు ప్రథమార్థంలో మీకు అనుకూల ఫలితాలనీయగల్గుతాయి.

మిథునం

(మృగశిర 3,4, ఆర్ద్ర, పునర్వసు1,2,3)

మీ ఆర్థికస్థితి ఈ వారంలో మీకు సామాన్యమైన తృప్తిని మాత్రమే అందజేయ గల్గుతుంది. ఈ వారమంతా మీ చేతికి ఏదోరీతిగా డబ్బు అందుతూనే ఉంటుంది. కాని అది ఎక్కువ మొత్తాలలో ఉండకపోవచ్చు పైపెచ్చు ఖర్చులు అధికంగా ఉండటంవల్ల మీరీ వారంలో ఏ మాత్రమూ నిలువ చేసుకొన లేకపోతారు మీ వృత్తి వ్యాపార ఉద్యోగాలు అభివృద్ధికరంగానే సాగిపోతాయి. కోర్టుకు సంబంధించిన విషయాలూ, స్పెక్యులేషనూ, ఈ వారంలో లాభదాయకం కాకపోవచ్చు మీ కుటుంబ వాతావరణంకూడా ఈ వారంలో మీకు సామాన్యమైన తృప్తిని మాత్రమే అందజేయ గల్గుతుంది మీ కుటుంబమందలి వ్యక్తుల ఆరోగ్యంలోలోపం కారణంగాగాని వారి మధ్య భేదాభిప్రాయాలు ఏర్పడటం వల్ల గాని మీరు కొంత ఆందోళన చెందుతారు. వారమధ్యంలో మీపిల్లల ఆరోగ్యం విషయంలోజాగ్రత్తఅవసరం.మీరీవారంలో తలపెట్టుకున్న కార్యక్రమాలు కొన్ని అయినా విజయవంతం కాగల్గుతాయి. ఉన్నత స్థాయిగల మీ మిత్రుల సహాయ సహకారాలు కూడా మీకు లభించగలవు కాని మీరు మీఆశయసిద్ధికై నిర్విరామంగా కృషి చేయవలసి యుంటుంది వార మధ్యంలో యంత్రపరికరాలవల్ల మీ శరీరానికి హానికలుగకుండానూ మీ ఆరోగ్యంలో లోపం కలుగకుండానూ జాగ్రత్తపడటం అవసరం.

కర్కాటకం

(పునర్వసు 4, పుష్యమి, ఆశ్లేష):

మీరీవారంలో ఏ ముఖ్య కార్యక్రమాలు తలపెట్టుకున్నా వాటిని ఈ వారపు ప్రథమార్థంలోనే నిర్వహించ ప్రయత్నించటం మంచిది ద్వితియార్థంలో మీ కంతగా అనుకూలించకపోవచ్చు. మీరు మీ ఆశయ సిద్ధికై నిర్విరామంగా కృషి చేయవలసి యుంటుంది. ఈ వారపు ద్వితీయార్థంలో మీరు మీ ఆరోగ్యం విషయంలో జాగ్రత్త వహించటం అవసరం. మీ కుటుంబ వాతావరణం ఈ వారంలో మీకు సామాన్యమైన తృప్తిని మాత్రమే అందజేయగల్గుతుంది. ఈ వారపు ప్రథమార్థంలో మీ గృహానికి అతిథులు విచ్చేయటమూ, మీరు వారిని ఆదరించి వారి మన్ననలను పొందటమూ జరుగుతుంది. కాని ఈ వారపు ద్వితీయార్థంలో మీరు మీ పిల్లల ఆరోగ్యం విషయంలో జాగ్రత్త వహించటం అవసరం. మీ ఆర్థికస్థితి కూడా ఈ వారంలో మీకు సామాన్యమైన తృప్తిని మాత్రమే అందజేయగల్గుతుంది. ఈవారపు ప్రథమార్థంలో మీచేతికి కొంత డబ్బు అందుతుంది కాని ద్వితీయార్థంలో ఖర్చులు చాలా ఎక్కువగా ఉండటంచేత మీరేమాత్రమూ నిలువచేసుకొనే వీలుండదు మీవృత్తివ్యాపార ఉద్యోగాలలో కూడా ఏదో చిక్కు పరిస్థితులు ఎదురౌతూనే ఉంటాయి కోర్టుకు సంబంధించిన విషయాలు, స్పెక్యులేషనూ. ఈ వారంలో మీకంతగా అనుకూలించక పోవచ్చు

సింహం

(మఖ, పుబ్బ, ఉత్తర 1):-

ఈ వారం గడచిన వారంకంటె అనేక విధాల ఎక్కువగా అనుకూలమైన వాతావరణాన్ని ఏర్పాటు చేయగల్గుతుందని చెప్పవచ్చు ఈ వారంలో మీరు తలపెట్టుకున్న కార్యక్రమాలు చాలా భాగం విజయవంతమే కాగల్గుతాయి ఉన్నత స్థాయిగల మీ మిత్రుల సహాయ సహకారాలు మీకు పూర్తిగా లభిస్తాయి. అందువల్ల మీరు మీకు సంబంధించిన అన్నిరంగాలలోనూ అభివృద్ధిని సాధిస్తూ ముందుకు పోగల్గుతారు. మీ ఆరోగ్యం మీకు తప్పక సంతృప్తినీయగల్గుతుంది. మీ కుటుంబ వాతావరణం ఈ వారంలో మీకెంతో ఆనందోత్సాహాలను అందజేయగల్గుతుందని చెప్పగల వీలున్నది. ఈ వారపు ద్వితీయార్థంలో మీ గృహంలోగాని మీ కు నన్నిహితులైన బంధుమిత్రుల గృహాలలోగాని ఏదైనా శుభకార్యాలు జరగటమూ మీరు వాటిలో ఎంతో ఉత్సాహంతో పాల్గొని ఆనందించటమూ సూచించబడుతున్నాయి. మీ ఆర్థికస్థితి కూడా ఈ వారంలో మీకెంతో సంతృప్తినీయగల్గుతుంది. ఈ వారంమంతా మీ చేతికి ఏదోరీతిగా మీకు అధికమైన మొత్తాలలో డబ్బు అందుతుంది. ఖర్చులు కూడా అంతగా ఎక్కువగా లేకపోవటంచేత మీరీ వారాంతానికి తగినంత ఎక్కువ మొత్తాన్నే నిలువచేసుకొనగల్గుతారని చెప్పవచ్చు. మీ వృత్తి వ్యాపార ఉద్యోగాలలో త్వరితమైన అభివృద్ధి సాధింపబడగల్గుతుంది కోర్టుకు సంబంధించిన విషయాలూ స్పెక్యులేషనూ ఈ వారంలో మీకు విజయాన్ని సాధించి పెట్టగల్గుతాయి.

కన్య

(ఉత్తర 2 3,4, హస్త, చిత్త 1.2)

మీరీ వారంలో ఏ ముఖ్య కార్యక్రమాలు తలపెట్టుకున్నా వాటిని ఈ వారపు ప్రథమార్థములోనే నిర్వహించ ప్రయత్నించటం మంచిది ఈ సమయంలో మీరు చేసిన ప్రయత్నాలు విజయవంతం కాగల్గుతాయి మిగిలిన దినాలలో మీరు మీ ఆశయసిద్ధికై నిర్విరామంగా కృషిచేయవలసి యుండవచ్చు. మీఆరోగ్యంమాతం సంతృప్తికరంగానే ఉంటుంది. మీకుటుంబ వాతావరణం ఈ వారంలో మీకు మనశ్శాంతినీ, ఉత్సాహాన్నీ అందజేయ గలదిగానే ఉంటుందని చెప్పవచ్చు. మీ కుటుంబ మందలి వ్యక్తులూ మీ బంధు మిత్రులూ. మీకు తమ సహకారాన్ని తప్పక అందజేస్తారు, మీ ఆర్థికస్థితిని గూర్చి మీరీ వారంలో ఏమాత్రమూ చింతించ వలసిన పనిలేదు. ఈ వారపు ప్రథమార్థంలో మీ చేతికి అధికమైన మొత్తాలలో డబ్బు అందుతుంది కాని ద్వితీయార్థంలో ఖర్చులు ఎక్కువగా ఉన్నందువల్ల మీరు ఆశించినంత ఎక్కువ మొత్తాన్ని నిలువ చేసుకొనే వీలుండక పోవచ్చు మీ వృత్తి వ్యాపార ఉద్యోగాలు అభివృద్ధికరంగానే సాగిపోతాయి కోర్టుకు సంబంధించిన విషయాలూ స్పెక్యులేషనూ. ఈ వారపు ప్రథమార్థంలోనే మీకు అనుకూల ఫలితాలు లభించగలవు కాని మీరు మీఆశయసిద్ధికై నిర్విరామంగా కృషి చేయవలసి యుంటుంది వార మధ్యంలో యంత్రపరికరాలవల్ల మీ శరీరానికి హానికలుగకుండానూ మీ ఆరోగ్యంలో లోపం కలుగకుండానూ జాగ్రత్తపడటం అవసరం.

తుల

(చిత్త 3, 4 స్వాతి. విశాఖ 1, 2. 3)

మీ ఆర్థికస్థితినిగూర్చి మీరీ వారంలో ఏ మాత్రమూ చింతించవలసిన పనిలేదు ఈ వార మధ్యంలో మీ చేతికి అధికమైన మొత్తాలలో డబ్బు అందుతుంది. ఈ వారపు ఆద్యంతాలలో ఖర్చులు అధికంగా ఉన్నప్పటికీ మీరీ వారాంతానికి తగినంత ఎక్కువ మొత్తాన్ని నిలువచేసుకొన గల్గుతారని చెప్పవచ్చు మీ వృత్తి వ్యాపార ఉద్యోగాలలో త్వరితమైన అభివృద్ధి సాధింపబడగల్గుతుంది కోర్టుకు సంబంధించిన విషయాలూ, స్పెక్యులేషనూ ఈ వార మధ్యంలో మీకు లాభదాయకం కాగలవు.మీ కుటుంబవాతావరణం ఈ వారంలో మీ కెంతో మనశ్శాంతినీ, ఉత్సాహాన్నీ అందజేయ గల్గుతుంది మీ బంధుమిత్రులూ మీ కుటుంబమందలి వ్యక్తులూ తమ పూర్తి సహకారాన్ని మీకందజేస్తూ మీ అభివృద్ధికి కారకులు కాగల్గుతారు మీరీ వారంలో తలపెట్టుకున్న కార్యక్రమాలు చాలాభాగం ఈ వార మధ్యంలో విజయవంతం కాగల్గుతాయి. కాని మీరు మీ ఆశయ సిద్ధికై నిర్విరామంగాకృషిచేయవలసియుంటుంది మీ ఆరోగ్యం సంతృప్తి కరంగానే ఉంటుంది

వృశ్చికం

(విశాఖ 4 అనూరాధ జ్యేష్ఠ)

మీరీవారంలో ఏ ముఖ్యకార్యక్రమాలు తలపెట్టుకున్నా వాటిని ఈ వారపు ద్వితీయార్థంలో నిర్వహించ ప్రయత్నించటం మంచిది ప్రథమార్థం మీ కంతగా అనుకూలమైన వాతావరణాన్ని ఏర్పాటు చేయలేకపోవచ్చు. ఉన్నత స్థాయిగల మీ మిత్రుల సహాయ సహకారాలు మీకు లభిస్తూనేఉంటాయి. కాని మీరు మీ ఆశయ సిద్ధికై నిర్విరామంగా కృషి చేయవలసి ఉంటుంది.

మీ కుటుంబవాతావరణం సర్వసాధారణంగా మీకు మనశ్శాంతినీ ఉత్సాహాన్నీ అందజేయగలదిగానే ఉంటుంది. మీ బంధుమిత్రులూ మీ కుటుంబ మందలి వ్యక్తులు మీకు తమ సహకారాన్ని తప్పక అందజేస్తారు. మీ ఆర్థిక స్థితిని గూర్చి మీరీ వారంలో ఏ మాత్రమూ చింతించ వలసిన పని లేదు. ఈ వారపు ప్రథమార్థంలో మీరు తప్పక మీ చేతి కందుతుందని ఎదురు చూచిన డబ్బు సకాలంలో మీకు లభించక పోయినప్పటికీ మీకేమీ ఇబ్బంది కలుగదు. పైపెచ్చు ద్వితీయార్థంలో మీకు మంచిధన లాభం సూచించబడుతూ ఉండటంవల్ల మీరీ వారాంతానికి తగినంత ఎక్కువ మొత్తాన్నే నిలువ చేసుకొనగల్గుతారని కూడా చెప్పగల వీలున్నది. మీ వృత్తి వ్యాపార ఉద్యోగాలలో తర్వితమైన అభివృద్ధి సాధింపబడగల్గుతుంది. కోర్టుకు సంబంధించిన విషయాలు స్పెక్యులేషనూ ఈ వారపు ద్వితీయార్థంలో మీకు విజయాన్ని సాధించి పెట్టగల్గుతాయి.

ధనుస్సు

(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1)

మీ ఆర్థికస్థితి ఈ వారంలో మీకు సామాన్యమైన తృప్తిని మాత్రమే అందజేయగల్గుతుంది. ఈ వారపు ఆద్యంతాలలో మాత్రము మీచేతికికొంతడబ్బుఅందుతుంది వారమధ్యంలో ఖర్చులు అధికంగా ఉంటాయి. అందువల్ల మీరీవారంలో ఏ మాత్రమూ నిలువచేసుకునే వీలుండక పోవచ్చు. మీ వృత్తి వ్యాపార ఉద్యోగాలు అభివృద్ధి కరంగానే సాగిపోతాయి కోర్టుకు సంబంధించిన విషయాలు, స్పెక్యులేషనూ ఈ వారంలో లాభదాయకమే కాగలవీలున్నది. మీకుటుంబవాతావరణంఈవారంలో మీకు సామాన్యమైన తృప్తిని మాత్రమే అందజేయగల్గుతుంది. మీబంధుమిత్రులూ మీ కుటుంబమందలి వ్యక్తులూ మీకు తమసహకారాన్ని అందజేస్తూనే ఉంటారు కానివారమధ్యంలో వారిఆరోగ్యంలో లోపం కారణంగా మీరు కొంత ఆందోళన చెందటం జరుగవచ్చు మీరీ వారపు ఆద్యంతాలలో తలపెట్టుకున్న కార్యక్రమాలు కొన్ని అయినా విజయవంతం కాగల్గుతాయి మీరు మీ ఆశయసిద్ధికై నిర్విరామంగా కృషిచేయవలసి యుంటుంది. కాగ తీసి, ఉత్సాహాన్నీ అందజేయ గలదిగానే ఉంటుందని చెప్పవచ్చు. మీ కుటుంబ మందలి వ్యక్తులూ మీ బంధు మిత్రులూ. మీకు తమ సహకారాన్ని తప్పక అందజేస్తారు, మీ ఆర్థికస్థితిని గూర్చి మీరీ వారంలో ఏమాత్రమూ చింతించ వలసిన పనిలేదు. ఈ వారపు ప్రథమార్థంలో మీ చేతికి అధికమైన మొత్తాలలో డబ్బు అందుతుంది కాని ద్వితీయార్థంలో ఖర్చులు ఎక్కువగా ఉన్నందువల్ల మీరు ఆశించినంత ఎక్కువ మొత్తాన్ని నిలువ చేసుకొనే వీలుండక పోవచ్చు మీ వృత్తి వ్యాపార ఉద్యోగాలు అభివృద్ధికరంగానే సాగిపోతాయి కోర్టుకు సంబంధించిన విషయాలూ స్పెక్యులేషనూ. ఈ వారపు ప్రథమార్థంలోనే మీకు అనుకూల ఫలితాలు నీయగలవు. ఈ వారాంతంలోమీకేవైనా శుభవార్త లందవచ్చు

మకరం

(ఉత్తరాషాఢ 2 3,4 శ్రవణం,ధనిష్ఠ 1.2)

ఈ వారపు ప్రథమార్థభాగం మీ కన్నీ విధాలా అనుకూలమైన వాతావరణాన్ని ఏర్పాటుచేయగల్గుతుంది ఈ సమయంలో తలపెట్టుకున్న కార్యక్రమాలు తప్పక విజయవంతం కాగలవు ద్వితీయార్థంలో మీరు మీ ఆశయసిద్ధికై నిర్విరామంగా కృషి చేయవలసియుంటుంది మీఆరోగ్యం విషయంలో జాగ్రత్తఅవసరం. మీకుటుంబ వాతావరణం సర్వసాధారణంగా మీకు మనశ్శాంతినీ ఉత్సాహాన్నీ అందజేయగలదిగానే ఉంటుంది ఈవారపు ప్రథమార్థంలో మీ గృహానికి అతిథులు విచ్చేయటమూ మీరు వారిని ఎంతగానో ఆదరించి వారి మన్ననకు పాత్రులు కాగల్గటమూ సూచించబడుతున్నాయి మీ ఆర్థిక స్థితి ఈ వారంలో మీకు సంతృప్తినీయగలుతుందనే చెప్పవచ్చు ఈ వారపు ప్రథమార్థంలో మీ చేతికి అధికమైన మొత్తాలలో డబ్బు అందుతుంది కాని ద్వితీయార్థంలో ఖర్చులు అధికంగా ఉంటాయి అయినప్పటికి మీరీ వారాంతానికి ఏ కొంత మొత్తాన్నయినా నిలువ చేసుకొనగలుతారనే చెప్పవచ్చు మీ వృత్తి వ్యాపార ఉద్యోగాలు అభివృద్ధికరంగానే సాగిపోతాయి కోర్టుకు సంబంధించిన విషయాలూ స్పెక్యులేషనూ ఈ వారపు ప్రథమార్థంలో మాత్రమే మీకు అనుకూల ఫలితాలనీయగలవు

కుంభం

(ధనిష్ఠ 3.4 శతభిషం పూర్వాభాద్ర 1. 2 3)

మీ ఆర్థికస్థితి సర్వసాధారణంగా మీకు సంతృప్తినీయగలదిగానే [illegible]నిచెప్పవచ్చు ఈ వారపు ఆద్యంతాలలో మీకు మనశ్శాంతినీ ఉత్సాహాన్నీ అందజేయగలదిగానే ఉంటుంది. కాని ఖర్చులు చాలా ఎక్కువగా ఉండటంవల్ల మీరీవారంలో ఏ మాత్రము నిలువచేసుకొనే వీలుండక పోవచ్చు మీ వృత్తి వ్యాపార ఉద్యోగాలు అభివృద్ధికరంగానే సాగిపోతాయి కోర్టుకు సంబంధించిన విషయాలూ స్పెక్యులేషనూ ఈ వారి మధ్యలలో మీ కుటుంబ వాతావరణం ఈవారంలో మీకు అనుకూల ఫలితాలనీయ గల్గుతాయి మీకు మనశ్శాంతినీ ఉత్సాహాన్నీ అందజేయగలదిగానే ఉంటుంది మీ బంధుమిత్రులూ, మీ కుటుంబమందలి వ్యక్తులూ మీకు తమ

(మిగతా 8వ పేజీలో)

ఫిలిం అండ్ టెలివిజన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా
పూనా - 4

అడ్మిషన్ నోటీసు

1971 జూలై 1వ తేదీన ప్రారంభ కానున్న ఈ దిగువ కోర్సులకు మొదటి సంవత్సరంలో అడ్మిషనుకు, నిర్దేశింపబడిన ఫారములలో దరఖాస్తులు కోరబడుచున్నవి.

1. చలనచిత్ర దర్శకత్వం (మూడు సంవత్సరాలు). కనీస విద్యార్హతలు: ఆర్ట్స్ లేక సైన్స్‌లో యూనివర్శిటీ డిగ్రీ లేక సమానమైన అర్హత వయస్సు: 1-7-71 తేదీనాటికి 19 మరియు 30 సం॥ మధ్య ఉండవలెను

2. స్క్రీన్‌ప్లే వ్రాయుట (మూడు సంవత్సరాలు). కనీస విద్యార్హతలు: ఆర్ట్స్ లేక సైన్స్‌లో యూనివర్శిటీ డిగ్రీ లేక సమానమైన అర్హత. వయస్సు: 1-7-71 తేదీనాటికి 19మరియు 30 సం. మధ్య యుండవలెను.

3. చలనచిత్ర ఛాయాగ్రహణం (మూడు సంవత్సరాలు). కనీస విద్యార్హతలు: ఇంటర్‌మీడియేట్ లేక సైన్సు మరియు కెమిస్ట్రీతో మూడు సంవత్సరాల డిగ్రీ కోర్సులో మొదటి సంవత్సరం లేదా దానికి సమానమైన అర్హత లేదా యూనివర్శిటీ లేక రాష్ట్ర అమోదిత ఇన్‌స్టిట్యూట్‌లో ఫైన్ ఆర్ట్స్ (పెయింటింగ్)తో డిగ్రీ / డిప్లొమా డిప్లొమా కోర్సుకు మెట్రిక్యులేషన్ తర్వాత కనీసం 2 సంవత్సరాల వ్యవధి ఉండవలెను. వయస్సు: 1-7-71 తేదీనాటికి 17 మరియు 30 సం. మధ్య ఉండవలెను.

4. సౌండ్‌రికార్డింగ్ మరియు సౌండ్ ఇంజినిరింగ్ (మూడు సంవత్సరాలు). కనీస విద్యార్హతలు: ఇంటర్‌మీడియేట్ లేక సైన్సు, కెమిస్ట్రీ మరియు గణితముతో మూడు సంవత్సరాల డిగ్రీ కోర్సులో మొదటి సంవత్సరం లేదా దానికి సమానమైన అర్హత. వయస్సు: 1-7-71 తేదీ నాటికి 17 మరియు 30 సం. మధ్య యుండవలెను.

5. ఫిలిం ఎడిటింగ్ (రెండు సంవత్సరాలు). కనీస విద్యార్హతలు: ఇంటర్‌మీడియేట్ లేదా ఆర్ట్స్ లేక సైన్స్‌లో మూడు సంవత్సరాల డిగ్రీ కోర్సులో మొదటి సంవత్సరం లేదా దానికి సమానమైన అర్హత. వయస్సు: 1-7-71 తేదీ నాటికి 17 మరియు 30 సం. మధ్య యుండవలెను.

6. ఫిలిం యాక్టింగ్ (రెండు సంవత్సరాలు). కనీస విద్యార్హతలు: ఇంటర్‌మీడియేట్ లేదా ఆర్ట్స్ లేక సైన్స్‌లో మూడు సంవత్సరాల డిగ్రీ కోర్సులో మొదటి సంవత్సరం లేదా దానికి సమానమైన అర్హత. వయస్సు: 1-7-71 తేదీ నాటికి 17 మరియు 30 సం. మధ్య యుండవలెను.

యూనివర్శిటి పరీక్ష / బోర్డు పరీక్ష వ్రాసినవారు లేక ఏప్రిల్, మే, జూన్ 1971 లో పరీక్ష వ్రాయనున్న వారి వలితములు రాకున్నను. తమ విద్యాలయ అధివతిచేత అందు మేరకు సర్టిఫికేటు పొందినచో ఈ ఇన్‌స్టిట్యూట్ యొక్క ఎంట్రెన్స్ పరీక్షలో పాల్గొనుటకు అర్హులై యుందురు ఎంట్రెన్స్ పరీక్షలో గెలుపొందిన పక్షంలో పొవిజనల్ అడ్మిషన్ ఇవ్వబడును కాని తాము అవసరమైన యూనివర్శిటి/బోర్డుపరీక్షలో ఉత్తీర్ణులైనట్లు 31 జూలై 1971 వరకు లిఖిత పూర్వకమైన సాక్ష్యాధారాలుసమర్పించవలసియుండును ఆ విధంగా సమర్పించని పక్షంలో పోవిజనల్ ఎంట్రెన్స్‌లో అడ్మిషన్ రద్దుచేయబడి. వీరు తిరిగి చెలించబడదు

ఎంట్రెన్స్ పరీక్ష ప్రాతిపదికపై వివిధ కోర్సులలో అడ్మిషన్ జరుగుతుంది దర్శకత్వం, స్క్రీన్‌ప్లే వ్రాయడం, ఛాయాగ్రహణం, సౌండ్ రికార్డింగ్ మరియు సౌండ్ ఇంజినిరింగ్, ఫిలిం ఎడిటింగ్ కోర్సుల పరీక్షలు మౌఖికంగానూ, లిఖిత పూర్వకంగాను ఉంటాయి లిఖిత పూర్వకమ

ఆందోళికలూ-శాపగస్తులూ

(శివ పేజీ తరువాయి)

లలిత కంఠం.

"ఏం ఫరవాలేదు." డాక్టరమ్మగారు మాటా యిచ్చారు

లలిత వెళ్ళిపోయాకనే మా అమ్మగారు లోపలికి వెళ్ళారు ఇది జరిగిన నెలరోజుల తరువాత పార్వతీశం అన్నాడు "లలితను వేధిస్తుంచుకున్నాను" అని

లలిత యింట్లో మగదిక్కులేదు ఏ ఉద్యోగం లేకుండా తల్లిని పోషిస్తూ తను బ్రతుకగలుతుందంటే ఆమె ఏలాంటి పరిస్థితుల్లో వుందో వూహించవచ్చు.

ఆమె మగవాళ్ళతో నేతప్ప ఆడవాళ్ళతో స్నేహం చేయదు. బ్రహ్మచారులు ఆమె అనుగ్రహం కోసం ప్రాకులాడుతారు. కార్యాలు పుట్టింటికి వెళ్ళిన వారు ఆమె యింటికి తరచూ వెళ్ళివస్తారు ఉన్న రాజకీయనాయకుల కార్లు లలిత యింటిముందు తరుగుగా నిల్చుంటాయి

ఆమె రౌడీలతో స్నేహం చేయగలదు. మంచి వాళ్ళతోనూ నేస్తం కట్టగలదు. అందరినీ ప్రేమగా ఆదరిస్తుంది- చిన్న పెద్ద భారతమ్యం లేకుండా సర్వజనాన్ని ఒకేరీతిగా, ఒకే ప్రేమలో గౌరవిస్తుంది.

లలిత తన వ్యక్తిత్వాన్ని చంపుకునే ముందు మంచి సంప్రదాయమైన కుటుంబానికి చెందినదే ఆమెతండ్రి పోవటంతో పరిస్థితులు కోర్టువరకు వెళ్ళి ఆస్తిపాసులు కాకిల్లవాళ్ళకు వడ్డీ వ్యాపారస్తులకు సంక్రమించాయి. అన్నయ్య లిద్దరూ మంచి పలుకుబడిగల ఉద్యోగాల్లోవుంటూ తెచ్చుకున్నది తమ భార్యాబిడ్డల పోషణకే సరిపోదని, అప్పులపాలైనా అస్తిపాస్తులనూ రోగిష్టి తల్లినీ వెళ్ళి కావలిసిన చెల్లెల్ని వదలి మళ్ళీ కనిపించకుండా వెళ్ళిపోయారు

ఆమె గత జీవితం ఎలావున్నా యింతకంటే మంచిగా జీవించే అవకాశాలు చేతిలోవుండికూడా వినియోగించుకోలేకపోయింది అనుభవం లేక చెడిపోయిందను కోవాలి

పార్వతీశం ఎన్నో అనుభవాలు పొందాడు. నేలరాలి వాడిపోతున్న పుష్పాన్ని పూజా పుష్పంగా భ్రమిస్తున్న వాడిని తలుచుకుంటే నా మనస్సంతా వాడిపైన సానుభూతితో నిండుకుపోయింది.

నాలుగు రోజుల తరువాత పార్వతీశం కన్పించాడు. తాను పతనమవుతున్నాననే యోచన వాడికింకా రానట్టుగానేవుంది

"ఉద్యోగం పట, ఎంతవరకు సాధించావు" వాడే ప్రశ్నించాడు

నా భవిష్యత్తును యోచించగలిగే వీడు తన గురించి ఆమాత్రం తెలుసుకోలేకపోతున్నాడంటే నాకు బాధ్ అశ్చర్యం వేసింది

"మామూలే యింటర్వ్యూలు, అప్లికేషన్లు రోజు చింకి చెప్పులు". నిరుద్యోగిగా అనుభవిస్తున్న అవస్థలు వాడితో తమను విప్పి చెప్పలేక పోయాను నేను

"పోస్టు గ్రాడ్యుయేటువైతే బాగుండేది గా" నేను చేస్తున్న కాలయాపనకు మంచి మార్గం చూపించాడు

* * *

ప్రతి రోజుకు కాలం మారిపోతుంది రోజుల్లా అడుగులు వేసుకుంటూ కాలం తన దారిన తాను నడిచిపోతూనే వుంది నేను కాలేజి వదిలిన రోజుల్లో జన్మించిన పిల్లలు బడికి వెళ్ళే వయసుకు వచ్చారు నాతో చదివిన ప్రతివాడు ఎక్కడో ఒక చోట ఎదో నౌకరీ చేస్తూ జీవిస్తున్నారు. యిద్దరు పై చదువుల పూర్తి చేసి పి హెచ్ డి. కోసం కృషిచేస్తున్నారు రవీంద్రగాడు లాయరుగా స్థిరపడిపోయాడు. రమేశం సినిమాల్లో చిల్లరవేషాలు వేస్తున్నాడు కీచుగొంతుతో కాలేజ వేదికమీద పాటలు పాడిన మాధవరావు యిప్పుడు రేడియోలో విపరీతంగా కార్యక్రమాలిస్తున్నాడు నేను ఆ మధ్య ఒకటిరెండు తాత్కాలిక ఉద్యోగాలు సంపాదించినా అదృష్టానికి బేకులు పడటంతో అవికూడా పీడాకలిచ్చిపోయాక మళ్ళీ ఒంటరిగా నిరుద్యోగిగానే మిగిలిపోయాను. యిదిలావుండగా యీ మధ్య నాన్నగారి ఆరోగ్యం కూడా అంతంత మాత్రంగానే వుంది

"రాజారావుకి కుతురు వుద్దండల" వాడే చెప్పాడు

నేను కాసేపు ఆశ్చర్యపోయాను "నీకెలా తెలుసు?" పెళ్ళి బహాటాలతో జీవనయాత్రసాగిస్తున్న పిడికి స్నేహితుడికి కూతురు కలిగిందని ఎలా తెలిసిందోనని అడిగేశాను

"నిన్ననే ఉత్తరం వచ్చింది" పార్వతీశం జవాబు

"వెంకటేశానికి పెళ్ళి కుదిరిందట మొన్న ఆలస్యం అయి పెళ్ళవ్వడం చేసాడు." బాలా నీవిటి తనే అన్నాడు.

"తెలిసింది" ఏ భావంగానే జవాబిచ్చాను. "పరిస్థితి పెళ్ళి కిపిలి" వాడి సమాధానం తలతిప్పకుండా వుంటుందని తెలిసి కూడా అడిగాను

ఒకసారి నన్ను ఏగాడగాడు సైడు. ఆ తరువాత మెల్లగా చప్పుకిస్తూ "లలిత కూడా తొందరపడ్డాడు" నేనే అడ్డంగా యిబ్బందులు పడటంవల్ల అయిదా చేసుకున్నాను"

నేను నిజంగా ఆశ్చర్యపోయాను పార్వతీశం యింతవరకు ఆడక యిబ్బందులనే మాటనే ఎరగడు. వాడు చేసే వడగిరి పెరుగుతున్నా పెడబాళ్ళు పెడ్డించిపెట్టి పోయిన ఆస్తిని అనుభవిస్తూ జీతాన్ని డబ్బు బ్బుంది అనేటంత ఆ పెద్ద దూరంలో ఉంటేవాడు. నే పితులకు పిత్రార్జితం నేసిమాలకు వాడు విరిగా కర్చు పెట్టేవాడు మేనమామ ఆమాయిపీలో డబ్బు పెగిలిపోతు నే పెండని చప్పేవాడి ఆపదలో ఆన్నవాని అదకోవడం లాంటి మంచి కార్యాలు ఎన్నో చేశాడు. చదువుకునే రోజుల్లోనే ప్రతిరోజు పాతికి బబుల్ పెట్టుకుని తిరిగిన పార్వతీశమేనా యీ మాట అంటున్నది? అనిపించింది.

"నువ్వు ఆశ్చర్య పోతావని నాకు తెలుసు లలితకు యీ మధ్యనే కొన్ని నగలు చేయించాను పదివేల వరకు ఖర్చు యింది. మామయ్య నేను దుబారా చేస్తున్నానని డబ్బు యివ్వటం మానేశాడు. అందుకోసం కోర్టు వరకు వెళ్ళేను కేసు విచారణలో వుంది."

పార్వతీశం నోటిలో నుంచి వచ్చే ప్రతి మాటా నన్ను ఆశ్చర్యంలో ముంచివేస్తూ తల తిరిగి పోయేట్టు చేసింది. ఆశ్చర్యంలో నుంచితేరుకునేసరికి వాడిపైవెగటు కలిగింది.

"మామయ్యతో కేసేమిటి?" అన్నాను.

"లలితతో సంబంధం తెంచుకోమన్నారు ఎవరినో అమ్మాయిని చూసిపెళ్ళి చేస్తానని, వివాహం తరువాత అస్తి నాకు అప్పగిస్తానని అన్నారు. నేను పెళ్ళి చేసుకోడానికి సిద్ధమే కానీ ఆయన లలితను వదనటం నాకు నచ్చలేదు. అమె నాకేదో మందు పెట్టిందని అందుకే నేనడబ్బంతా ఆమెకు తగలెడుతున్నానని యింకానీమో తిట్టి పోశారు. ఆయనకు ఎదురు తిరిగాను "ఇహనుంచి చిల్లి గవ్వకూడాయివ్వను. వెళ్ళి నీకు దిక్కున్న చోట చెప్పుకో అన్నారు, ఆయన బాగ్దాదికి దెప్పిపొడువు మాటలకు నేను వేగలేక కోర్టుకు వెళ్ళాల్సి వచ్చింది." పార్వతీశం కాసేపు ఆగాడు.

"ఎందరినో నాశనం చేశావురాఅందుకే ఆ ఉసురు నిన్ను లలిత రూపంలో పేర్మిస్తోంది. కన్నెపిల్లలను తొడుకునే గుర్తులా మార్చిన నువ్వు లలితను యీ నాలుగేళ్ళ నుంచి ఎందుకు వదులుకోలేకపోతున్నావో అమెలోని ఏ నుగుణం నిన్ను ఆ కట్టుకుందో తెలీడంలేదు" నాలో నిండిన అక్కసునంతా కక్కేశాను

"ఒరే సదానందం, అసలు ప్రేమంటే ఏమిటో లలిత దగ్గరే నేర్చుకున్నాను. లలితలాంటి అమ్మాయి నాకు మొదలే దొరికివుంటే వరే పిల్లమొహం చుసేవాడిని కాదు. ఏ అమ్మాయి మొహంచూసే అవసరంకూడా నాకు కలిగేదికాదు. ఆమెను మనస్ఫూర్తిగా ప్రేమిస్తున్నాను ఆమె చెడిపోయిందని ప్రపంచమంతా ఎకమయి గీపెట్టినా నేను వినివించుకోను ఆమె గత జీవితంతో నాకేమీ ప్రమేయంలేదు. త్వరలో యిద్దరం పెళ్ళిచేసుకుంటాము. ఏ మామయ్య అడ్డువస్తాడో నా ఆస్తిని వాకిలా అప్పగించడో అదీ చూస్తాను" వెర్రి ఆవేశంతో వూగిపోయాడు

వాడి మేనమామగారన్నది నిజమేనని పించింది లలిత పీడికేదో మందువేసి పుంటుందని నిశ్చయించుకున్నాను. పుష్పుల్లో, పెట్టి పెంచిన మేనమామనే ఖరీదించాడంటే తుశేమకుకోజాలి? ఒక్క ఆడదాని పట్ల వ్యామోహంతో తమవాళ్ళందరినీ వదిలి ఎందుకు దూరమవుతానంటాడు?

"పెళ్ళి దైవసాన్నిధ్యంలోనే కుదురుతుందని అందూండే వాడిని: అది నిజమని లలితను పెళ్ళిచేసుకునే రుజువు చేస్తాను" వాడేమంటున్నాడో నాకు అర్థం కాలేదు

ఎర్రగా కందిపోయిన మొహాన్ని తిప్పుకుని వస్తానంటూ వెళ్ళిపోయాడు

రెండు నెలలు గడువకముందే మా నాన్నగారు పోయారు ఆయన పోయిందగ్గర్నుంచి ఎవరెవరివేలేని బాధ్యతలు నా నెత్తిన పడ్డాయి. అమ్మ శోకదేవతలా మారిపోయింది బంధువులంతా ఆమెను సముదాయించి బాధ్యతలు సక్రమంగా నిర్వహించవని నాకు సలహాలిచ్చి కర్మకాండ ముగిసిపోయాక ఎవరిదారిన వాళ్ళు వెళ్ళిపోయారు

నేను ప్రతిపనీ ఎంతో జాగ్రతగా చేయాల్సివచ్చింది. నాన్నగారి యిన్సూరెన్సు డబ్బుకోసం యిన్సూరెన్సు కంపనీ వెంటపడితిరుగుతుండటంలేత పార్వతీశం సంగతి పట్టించుకోలేకపోయాను నాన్నగార్కొచ్చిన డబ్బుతో వ్యాపారంపెటమని నాకు చాలా మంది సలహాలిచ్చారు ఈ ఉద్యోగాలకు కాలికి బలపం కట్టుకుతిరిగే కంటే వ్యాపారమే మేలనిపించింది వ్యాపారంకోసం కావలసిన ఏర్పాట్లు చేసుకోవడం మొదలుపెట్టాను

ఇన్సూరెన్సువల్ల వచ్చిన డబ్బు తెచ్చి యింట్లో అమ్మగారి కిప్పగించి కాపీకోసం ఎదురుచూస్తూ వరండాలో కూర్చున్నాను

ఇంటిలో పార్వతీశం హడావుడిగా వచ్చాడు. వాడి హడావుడికంటె వాడి నోట్లోంచి వినవస్తున్న మాటనే నన్ను ఏదాంతుడినిచేసింది పార్వతీశంతో నేడు మన్నోమ్యగవాలు బయటే చూసాను కాని, లాగటం అనేది చుదివ యిదే మొదటిసారి వాడి పతనానికి కారణం కొంత వుహించగలిగాను యీ మధ్యని లలిత లేచిపోయిందని తెలిసింది

"నాకు పైదరాబాదుకు బదిలీ చేశారు మామయ్య గార్ని కూడ వెంటతీసుకువెళ్తున్నాను ఆయనతో రాజీ పడిపోయాను పార్వతీశం ఎదో చెప్పుకు పోతున్నాడు

"మరి లలిత" అన్నాను

"ఆ సంగతి మరి నన్నడగకు నేను మామయ్య ఒక ఒప్పందానికి కుదిరాము ఆయనకు పిల్లలెర్లేగాబట్టి హైదరాబాదు అనాథాశ్రమంలోంచి ఒక పిల్లాడిని తీసుకుని వెంటే ఆయన అన్నట్లుగా వాడిపేరు రాసేస్తారు. నేను యిహ పెళ్ళి చేసుకోలేను అని గురించి వేసే గీడవ చేయను వా అనుభవమే నాకు పాఠం నేర్పింది జరిగిన పమదాలకు గుర్తుగా యీ వ్యసనం నేను వదలకోలేను" వచ్చినంత హడావిడిగానే వెళ్ళిపోయాడు

నేను పిల్లస్కూల్వాడు పనివించుకోలేదు వాడు కూర్చుని వెళ్ళిన కుర్చీలో ఒక కాగితంవుండటం చూసి నేను దాన్ని తీసి లోపల తీసుకున్నాను పార్వతీశానికి వచ్చిందే. మొహమాటంగానే కవరు విప్పి చూశాను.

"డియర్ పార్వతీశం!" నేను ఎందరినో మగాళ్ళను చూశాను. ఎందరినో ప్రేమించాను. నీలాంటి లాక్షనుడిని మాత్రం నే చెప్పకూ చూడలేదు రాక్షసత్వం అంటే నాకసహ్యం నేను మంచి దాన్ని కాని మట నిజమే. అరిటాకు వంటి ఆడపిల్లల జీవితాలతో చెలగాట మాడే నీతో నాలుగు సంవత్సరాలు ప్రేమ సాగించాను నన్ను విడిచి బ్రతుకలేనంత నీతికి నిన్ను దిగజార్చాను. నన్ను పెళ్ళి చేసుకోడానికిక్కూడ నిన్ను నుముఖున్ని చేశాను కాని, ప్రతి స్త్రీ తన భర్త ధనవంతుడు గొప్పవాడు కావాలని, మంచి పలుకుబడి గలవాడై వుండాలని అనిస్తుంది నేను అదే ఆశించాను. యిప్పుడు నేను "మిలటరీ డాక్టరు"కు భార్యను ఆయన లక్షల ఆస్తికి యజమాని పెద్ద పలుకుబడిగల ఉద్యోగం ఎప్పుడూపార్టీలు దినిష్టన్లు ఆయనకు ఆనందాన్ని కలిగిస్తుంటాయి నీవు వందలు కర్చు చేయగల బోట ఆయన వెయ్యి కర్చు చెస్తాడు కారు బంగాళా నౌకర్లు నన్ను స్వర్గంలో వున్నట్టుగా భ్రమింప చేస్తున్నాయి. సంఘంలో నాకు డాక్టరుగారి భార్య గా గౌరవం లభించింది మా అమ్మగారికి ఆయనే వైద్యం చేస్తున్నారు నీ అనుభవంలో ప్రతి అమ్మాయి ని న్ను ఎలాంటి బాధకు గురిచేయకుండా అన్ని బాధలు వాళ్ళే అనుభవించి వెళ్ళిపోయారు కాని, నేను వారి తరపున నిన్ను దెబ్బతీశాను. ప్రతీకార వాంఛ మొదట నాలో కూడలేదు తర్వాతనే నీవు ఆడపిల్లల జీవితాలతో ఆటలాడి నువ్వు సాధించిన తిమయాలను తెలిశాకనే నీ మీద గట్టి దెబ్బ తగిలి పోని ముద్రవేసి పొవాలనుకున్నాను. ఇంకో ముఖ్య విషయం. నీ వలన కరుణకు కలిగిన పిల్లాడు హైదరాబాదు అనాథాశ్రమంలో ఉన్నాడు కరుణను పోలిన పోలికలుంటాయి పేరు విజయసారథి, నేను కలిగించిన గాయంవల్లనైనా వెళ్ళి ఆ కుర్రవాడిని తెచ్చుకుంటావని ఆశిస్తాను. గృహిణిగా జీవిస్తున్న వాడి తల్లి తన మొదటి సంతానం కోసం ఎంత బాధపడి ఉంటుందో నీకు తెలియటం కష్టం నీ జీవితం మళువు తిరగాలి: మంచీ చెడూ తెలుసుకుని మసులుకుంటావని అనుకుంటాను నీవు బ్రతికిన రెండు ఉత్తరాలు, చేరాయి, ఇంక ఉత్తరాలు రాయవద్దు;- మళ్ళీ ఉత్తరం వ్రాయ ప్రయత్నం చేసినా దానిని చదవకుండా చించేస్తాను.

ఉత్తరంవల్ల పార్వతీశంగూర్చి అన్ని అర్థం చేసుకోగలిగాను కరుణ కొడుకు హైద్రాబాద్ అనాథాశ్రమంలో ఉన్నాడా? కరుణ మరొకరి భాగస్వామినిగా జీవిస్తుందా? ఏమో! వాళ్ళనాన్నగారు బదిలీ అవడంతో వాళ్ళ గూర్చి నాకేమి తెలియదు పార్వతీశం హైద్రాబాద్ వెళ్ళి తన కొడుకుని స్వీకరిస్తాడన్నమాట కాని, భాగుడుమాత్రం మరువలేడేమో!

జీవితం ఎటూగాకుండా వ తన మై పోయిన లలిత యింతటి ఉన్నతస్థితికి వెళ్ళిందంటే నిజంగా గొప్ప విషయం.

మా తాతగారు నా చిన్నతనంలో తన స్నేహితులతో బంధువులతో మాట్లాడే కొన్ని సందర్భాలలో అనేవారు "ఆడదిబెడి అందలమెక్కింది మగాడు బెడి కట్టెలు మోశాడు" అంటూ ఉండేవారు మా తాతగారు

తాతగారూ, ఏ లోకంలో ఉన్నారో గాని, నా గుండెలోని మాటలు మీకు తప్పకుండా విన్పిస్తాయి

కవి పరిచయము:

"కవిరత్న" నీలా జంగయ్య

శ్రీకటి తెరలను జించి ప్రకాశించు
నక్షత్ర మా కవినాకు ప్రతిభ.
జ్ఞాలంతమలమి విశాంతి గానకయాడు
నుదతి పీచులు కవియూ హరిల్లె.
నొకసారి జగమునన్ ప్రకటితమ్మై వెల్గు
మేఘ మోహన కవి మిత్ర నూక్తి.
యెంతగా మున్గినసంతు జిక్కగనీని
రత్నాకరము కవిరాజు గుండె.
మూడు లోకమ్ములన్ ఝట్టుముట్టి వచ్చి
వెడలు త్రిపథగ నుకవి కవిత్వధార
రేఖవలు లోకమంతకు తోరణావ
సోమనూర్యులు కవివరుచూడ్కులవని
నుకవి లక్షణము, మహత్త్వమునుగ్గడించుచు "మహాకవి శిరోమణి" శ్రీ బాసవామలై వరదాచార్యులు తమ పోతన చరిత్రములో లిఖించినట్లుగా "నుకవి" కవితా వ్యవసాయమునందు మిక్కిలి కృషి నల్పి, లోకకళ్యాణార్థమై తన జీవనమును ధారవోసి, మేధస్సును హవిస్సుగానొనర్చి కవితాయజ్ఞమొనర్చి, సన్మార్గదర్శకుడై కలకాలమునిలలో శాశ్వత కీర్తికాయుడై విరాజిల్లవలయునుగదా! అట్టి సుకవులలో నొకరనదగు "కవిరత్న" శ్రీ నీలా జంగయ్యగారు ఆ విరళ కృషి నల్పుచు ననేక అమూల్య కావ్యరత్నములను సమకూర్చి భారతదేవికి కంఠహారముగానిడిరి.

వీరు నలగొండ జిల్లా దేవరకొండ తాలూకాలోగల "ఇదిమపల్లె" గ్రామ వాస్తవ్యులు వైశ్యకులాలంకారులు. శ్రీమతి రామలమ్మ, శ్రీ రాజయ్య గుప్తలకు వీరు సుపుత్రులుగా 1929 సంవత్సరంలో జననమొందిన వీరు దోమకొండ జనతా కళాశాలలో విద్యనభ్యసించు తరుణముననే కవితారాధనమొనర్చిరి. అత్రతి "అభినవ పోతన"

శ్రీ వరదాచార్యులవారి సన్నిధిలో కవితో వదేశములనువిని కళాసౌందర్యారాధన మొనర్చు పోతి జగత్తులోనికి ప్రవేశించి అనర్గళమైన కృతి రత్నములను వెలయించిరి చిఱుత పాయమునందు ననే" బాల గీతాంజలి" యను చక్కని సీతులతోగల 134 ఆట వెలదులుగల కావ్యమును 1966లో రచించిరి.

"అగ్నియనిన నొకటె అంగారుయన నొకటె
రాముడతడె మరి రహీమతండె
అక్షరములె వేఱు అర్థంబులొకటిరా
వినరి తెలుగు బాలు! వినుతశీల!"

"వినుడ మానవులకు ప్రాణమెంతియ తీపి భావలందు తెలుగుభాష తీపి కళల యందు కావ్యకవయెంతొకడు తీపి వినర తెలుగుబాలు! వినుతశీల!" వంటి మధుర శైలి ప్రసన్నభావనలకి గల మకుటాలు మకుటములివి పదునాలు పత్పరములలో బాయమునందే వీరిని కవితా కన్య వలచినదంటే. పురాకృత సుకృతి విశేషమే యనకదప్పదుగదా!

1966లోననే "ఆవేదన" యను ఖండకావ్యమును వ్రాసి ఆ ఖండయశస్సంద్రికలతో విరాజిల్లిరి.

"గర్వ భూషితులైయున్న కవులకన్న
వినయ మెప్పారు పామర జనులె మిన్న
అర్థకాఠిన్యమైన కావ్యంబు కన్న
జానపదగీత మాలికలొను మిన్న."

చిన్న వయస్సునినంతటి కవిత్వ పటుత్వము నలవరచుకొని "సనాథ" యను మహా కావ్యమును ప్రణీత మొనర్చిదనవి

మామిండ్ల రామగౌడు

ప్రతిజ్ఞయొనర్చి, భవిష్యదభ్యుదయమునకు బంగాడుబాటమలచుకొని నిర్విరామముగా గమ్యమునకు పయనించుచున్నారు.

"శశిమౌళి! నన్నుదయజూడ "సనాథ" మహాకవిత్వమింపలరి రచించి నీవద నమర్పణజేయ ప్రతిజ్ఞ చేసెదన్" అన్నారు.

తదనంతరము తెలుగుభాషా పాండిత్యమును నిమ్ము ప్రార్థించుకొనుచు, బి ఓ. ఎల్; మరియు ఎమ్ ఓ.ఎల్; పరీక్షలు వ్రాసగి పట్టభద్రులైరి ప్రస్తుతము దేవరకొండ ఉన్నత పాఠశాలలో ఆంధ్ర భాషా పండితులుగానుద్యోగము చేయుచున్నారు. 1967లో దేవరకొండలోగల నింకొక కవివరుడైన శ్రీ అమృతుల్లాయనునతనితో గలిసి "విప్లవస్వరాలు" యను ఖండకావ్యమును ప్రచురించిరి కన్యా విక్రయము నతి దైన్యమునా నందు వర్ణించిరి

ఒకడు నే దేశనాయకుడంచు పచ్చని
కారపురమ్ముల మంట గల్పనెంచు.
ఒకడు నే యూరికంతయు పెద్దనని కూడ
గట్టు నాల్మగల నేర్పెట్టజూచు
ఒకడు నే తేనెపూడకవోలె నటియింతు
నని లోకమసి పుక్కిటను బిగించు
ఒకడు నే నైదూళ్ళ యెకిపీడుననిపేద
యింటి వాసమ్ముల మంటగూల్చు
ఒకడు తక్తుండననుచు. వేరొకడు గురుని
పేషముల దాల్చియిల్లిల్లు వెదకి వెదకి
పట్టవగలైన కన్నముల్ బెట్టవెంచు.
యిట్టిలోకాన జీవితంబెట్లు నడచు

శ్రీ వేంకటేశ్వర కాదా నిలయము యను ప్రచురణ సంస్థను స్థాపించుకొని తద్వారా తను కావ్యముల నన్నియు ముద్రించుకొనుచున్నారు

1969లో "మహా ప్రపంచము" యను నొక విచిత కావ్యమును పద్యగేయవచన కవితలతో గూర్చిరి. ఇయ్యది శ్రీశ్రీ మహాప్రస్థానగర్జనమునకు ప్రతిధ్వని యనవచ్చును" మరోప్రపంచము మరో ప్రపంచమని శ్రీశ్రీ త్రాయగా అందులకు వీరిట్లనుచున్నారు.

"ఇదె ప్రపంచ నినాదమునాది
మరో ప్రపంచమునకు సమాధి
"మహా ప్రపంచ మహత్త్వమనాది"

దీనిలో పద్య కవితలోని క్రమతను గమనింపుడు "ఆ మనియేగుదెంచె, కుసుమాంగన చిర్నగవుల్ మనించె, శామామజి పాంబుగ్గలమమంమమాననబువ్వ తిల్లగా తుమి చిగిర్చె కామినుల పోలిక యందముఱింద, వేవవూలేమలు మావి గుమ్మలు పరిమళమారుత శోభగూర్చగన్, కోయిల గొంతులో కొనరికూజితములో వినవచ్చె, మంజుల ప్యాయమనోజ్ఞ సుస్వరవి వంచి వినాద వికస్వరార్భటులే యెదమొనులెత్త భళిరే! మధుమానము పాటబాడె నేమో! యిక మానవాళిమది పొంగ కవుల్

(మిగతా 6వ పేజీలో)

అమృతాంజనం

చప్పున పోగొడుతుంది!

తలనొప్పి, జలుబులు, కెలుకులు, కండరాలనొప్పి— వీటిని చప్పున చల్లగా తగ్గించుకోండి. బాగా ఉన్న కోటుమీద అమృతాంజనం రాయండి. వెంటనే గుణం కన్పిస్తుంది. 75 సంవత్సరాలనుంచి ఇంటింటి దీవెనపై పెరుగుతోంది అమృతాంజనం! ఎప్పుడూ ఒక సీసా దగ్గిర ఉంచుకోండి. అమృతాంజనం అలాచేసే పెద్ద సీసాలలోనూ, చిన్న తళ్ళాలలోనూ కొనుక్కోవచ్చు.

అమృతాంజనం 10 ఔషధాలు కలిసినది నొప్పులను, జలుబులను చప్పున, చల్లగా తగ్గిస్తుంది.

అమృతాంజన్ లిమిటెడ్ AM-5981



ఎక్సైడ్ నాణ్యత సాటిలేనిది

మద్రాసు, వైజాగ్, ఆంధ్రప్రదేశ్, కేరళ మెయిన్ ఏజెంట్లు
ది జనరల్ ఎలెక్ట్రిక్ కంపెనీ ఆఫ్ ఇండియా లి.,
కుంభకోణం - కోయంబత్తూరు - బెంగుళూరు - సికింద్రాబాద్ - ఎర్నాకులం.

ఏవిధంగాచూసినా అత్యుత్తమమైన సైకిల్! నార్టన్

దాని నిర్మాణం ఎంత అందంగా, దృఢంగా, సక్రమంగా వుందో చూడండి. దాని వేగాన్ని పరిశీలించారా? ఏ సైకిల్ కూడా దాని వేగంతో రోడ్ మీద వెళ్ళలేదు. దాని ఖరీదును కూడా గుర్తించండి; ప్రపంచములో ఎక్కడైనా, సైకిళ్లలో అది అత్యధిక విలువ గల సైకిల్!

సైకిళ్లలో ఉత్తమమైనది—ధర ఎంతో సరసమైనది!

హింద్ సైకిల్స్ లిమిటెడ్, 250, వర్లీ బొంబాయి-25.

SOBHAGYA-HC-9A TL

అఖరువేలం

నిజాంజాబు మ్యాథోయిగూడలోగల పాత్ర పెంకుటిల్లు నెం. 6-5-402 విద్యుత్ కొళాయిలు మరియు పాబాదు బండనేల గలది. నెలకు రూ 75/- అద్దెరావచ్చును ఆదివారం 7 ఫిబ్రవరి 1971 తేదీ ఉదయం 10 గంటలకు అఖరువేలం వేయబడును.

ఎస్టేట్ (సేల్స్) కార్పొరేషన్ (రిజిస్టర్డ్) స్యూస్కారడైజ్ లోవలిభాగం, మోజంజాహి మార్కెట్టు, హైదరాబాదు-1 ఫోన్ : 51891.

(Sign: & Sons)

తెండరు

సమ్మరక్షణ ఎక్విప్‌మెంటు మరియు వరి బరకముల కొరకు దిగువ పేర్కొనబడిన వస్తువులకు రిజిష్టర్డు మరియు ప్రఖ్యాత సంస్థలనుండి సీలుచేసిన టెండర్లను 15-2-1971 తేదీ ఆఫీసు వేళలలోగా తమకు అందజేయ వలసినదిగా ఈ దిగువ సంతకము చేసినవారు కోరుచున్నారు

1. మిస్ట్‌బ్లోయర్లు
2. దేతితో నడిపించు స్ప్రేయర్లు
3. సీడ్-డ్రమ్-ఫెర్టిలైజర్ డ్రిల్స్

టెండర్లను 15-2-1971 తేదీ సా. 4 గం. ఈ దిగువ సంతకము చేసినవారు స్వీకరిస్తారు కారణములు తెల్పకుండా ఎట్టి టెండరునైనను, అన్ని టెండర్లను తిరస్కరించుటకు ఈ దిగువ సంతకము చేసిన వారికి హక్కు ఉండగలదు ఆర్డరు చేసిన వారం రోజులలోగా వస్తువులు సరఫరా చేయవలసి యుండును

బ్లాకు డెవలప్‌మెంట్ ఆఫీసర్
పంచాయతీ సమితి, ఆర్మూరు.

చిత్రభూమి

స్త్రీ విద్యాప్రాముఖ్యాన్ని బోధించే చిత్రం 'నిండు దంపతులు'

ఆదికాలంలో సహధర్మచారిణి సహభాగినీగా గౌరవం పొందిన స్త్రీని మధ్యకాలంలో వంటింటి కుందేలుగా వడకటింటి నకీవ, బొమ్మగా తయారుచేశారు. అయితే ఆధునికయుగంలో నంకెళ్ళు త్రెంచుకున్న స్త్రీ పురుషునితో సమానమైన హక్కుల్ని అనుభవిస్తున్నది అన్ని రంగాల్లోనూ పురుషునితో సమంగా పోటీ పడుతున్నది

రోదసీయానం చేస్తున్నది రాజ్యాలు ఏలుతున్నది పురుషునితోనహా స్త్రీ కూడా విద్య నభ్యసించడంవల్లనే ఇవన్నీ సాధ్యపడుతున్నాయి

మధ్యతరగతి కుటుంబీకుడైన కొండలరావు తన కూతురు శ్రీదేవిని నానా అగచాట్లుపడి లాయరు చదివించాడు ఆమె కంటె ఎక్కువదవరువులు చదివిన వరునికోసమై ఆయన అన్వేషిస్తాడు. అతికి చదువులు చదివి నపరులు ఆకాశతారలై కూర్చున్నందున కొండలరావు ఆశ నిరాశ అవుతుంది.

తండ్రిబాధచూడలేని శ్రీదేవి "నాన్నా! నువ్వు పెళ్ళిచేసేది నాకా! నా చదువుకా!" అంటుంది "స్త్రీ ఒక డాక్టరు కావచ్చు, లాయరు కావచ్చు, ఏమైనా కావచ్చు. కాని పవిత్రమైన మాంగల్యంతో, వనువుకాళతో కావురానికి వెళ్ళినతర్వాత ఆమె అయింటి వరువుకాపాడే ఒకకోడలు. ఒక తల్లి. అక్కడేతనువుచాలించవలసిన పుణ్యవతి" ఇదీచదువుకున్న శ్రీదేవి అభిప్రాయం

మగవాడు చదువుకుంటే ఉద్యోగం చేస్తాడు కాని ఆడది చదువుకుంటే పిల్లలనుక్రమశిక్షణలో పెంచుతుంది.వార్తలు విద్యాబుద్ధులను చెప్పి ఒక గాంధీ, ఒక నేతాజీ ఒక శివాజీగా తీర్చిదిద్దుతుందని కిట్టిగాడు యజమాని రాములు దృఢ విశ్వాసం. అందుకే ఏ దిక్కూలేని తన మేనత్త కూతురు వాణిని బి. ఎ. వరకు చదివించాడు ఆమెనే ప్రేమించి పెళ్ళి చేసుకోవాలను కుంటాడు.

"ఆడది ఏనాటికైనా పెళ్ళిపేరంటం చేసుకుని కాపురం చేసేదేగా ఇంత పెద్ద చదువులెందుకని" ఒక అమాయకురాలైన టి కొట్టు యజమానురాలు నుబ్బులు విశ్వాసం. ఆమెకు చదువు. సంధ్యలేదు ఆమెకు తెలిసిందల్లా ప్రేమ, త్యాగం మాత్రమే

మూడవ తరగతితోనే చదువుకు వంగనామాలు పెట్టిన రాములు ఎంత మంచివాడైనా బి. ఎ. చదివిన తనకు సరి తూగడని తనతో బి. ఎ. చదివిన ఒకపెద్దింటి అబ్బాయిరవిని వాణిపెళ్ళి చేసుకుంటుంది వాణిని పెళ్ళి చేసుకోవాలని రాములుకమ్మని కలలు వమ్మయినవి

ఆర్థిక స్వాతంత్ర్యం లేని స్త్రీ భర్త చేతిలో బానిసకావలసి వస్తుందని వాణి అభిప్రాయం. ఈ రోజుల్లో స్త్రీ ఒక లాయరు, ఒక ఇంజనీయరు! ఆమె సామాజ్యాలనే శాసించే మంత్రి అందుకే స్త్రీ ఎవరి దబాయింపు, ఎవరిఆజమాయిషీ లేకుండా ఉండాలంటే స్వతంత్రంగా ఉద్యోగం చేయాలన్న అభిప్రాయంతో ఆమె ఉద్యోగంలో చేరుతుంది భార్యాభర్తలమధ్య అనురాగంకన్నా అనుమానాలే ఎక్కువైనాయి. చివరికి వారి సంసారానికే చిచ్చు రగులుతుంది.

"కాలేజీలోకలిసి, మెలిసి తిరిగే పిల్లలు అక్కడ తప్పు తుంటే జీవితమే ఎక్కువ తెలుస్తుంది అంతకంటే సాంప్రదాయసిద్ధంగా పెరిగిన ఏ పిల్లనో పెళ్ళాడితే మేలని రావు బహద్దూర్ పెదబ్బాయి అభిప్రాయం. ఆయనకు తన కూతురు నివ్వడానికి వెళ్ళిన కొండలరావు చదువుకున్న ఆడపిల్లల శీలాన్ని శంకించిన పెద్దబ్బాయిపై దొంగ న్యాయికలవడతాడు తెలియని ఆవేశంలో నీ రక్తం కళ్ళచూస్తానంటాడు.

ఈ అరనుకోసం తాచుకొనిఉన్న పెద్దబ్బాయి నవతితల్లి నవతి తమ్ముడు రవి ఒక పన్నాగం పన్ని గంగులు అనే రౌడీ చేత పెద్దబ్బాయిని హత్యచేయించి ఈ హత్యానేరం కొండలరావుపై మోపుతారు

తన తండ్రి నిర్దోషిత్వాన్ని నిరూపించడానికై కోర్టులో వాదిస్తున్న శ్రీదేవి పతిభక్తి చూసి ఆనందం వట్టలేక గుండెజబ్బుతో కొండలరావు కోర్టులోనే మరణిస్తాడు

తండ్రి చని పోయిన తర్వాత ఏదిక్కులేని శ్రీదేవి తన పిన్ని ఇంటికి వెళ్ళతుంది. కాని ఆమె పిన్ని అప్పటికే మంజీంచడంచేత ఏకాకిగా మిగిలిన తన చెల్లెలు నుబ్బులుకు తోడుగా శ్రీదేవిని ఉండవలసిందిగా రాములు కోరుతాడు

నుబ్బులు రాములను ఎంతోగౌరవంగా ప్రేమిస్తుంది రాములు లేకపోతే తన బ్రతుకు అదవికాచిన వెన్నెల అవుతుంది ఆయన పాదాల చెంతే ప్రాణాలు వదలాలని ఆమె ఆశ.

కాని దురదృష్టవశాత్తు తన చేతుల ద్వారానే దేవికి, రాములుకు పెళ్ళి జరిపిస్తుంది. వారిద్దరూ 'నిండు దంపతులు'గా నిండా నూరేండ్లు వర్ధిల్లాలని నుబ్బులు కాంక్షిస్తుంది.

వాణి అత్తవారింట్లో మగనితో పోట్లాడి రాములు ఇంటికి వస్తుంది మగనితో కాపురంచేయలేని ఆడుది ఏనుయ్యో, గొయ్యో చూసుకోవాలని రాములు కసరికొట్టాడు.

వాణి ఆత్మహత్య చేసుకోడానికై చెరువులో పడితే గంగులు రక్షించి ఇంటికి తీసుకు వచ్చి ఆమెను బలవంతం చేయబోతాడు నుబ్బులు అడ్డుపడి ఆమెకు బదులు నా శరీరాన్ని నీకు అర్పిస్తానని ప్రమాణం చేస్తుంది నాగులు కొరకు చిన్నయ్య వాణిని తండ్రి బారినుండి తప్పించుకొని తీసుకు వెళ్తాడు నుబ్బులు శీలభంగం కాకముందే ఉరివేసుకుంటుంది సమయానికి వచ్చిన రాములు ఒళ్ళో నుబ్బులు ప్రాణాలు వదలుతుంది.

ఆస్తికోసం తన తండ్రిని హత్య చేశాడన్న నేరారోపణపై రవిని కోర్టులో హాజరుపరచారు లాయరుగా శ్రీదేవితనఅసమాన్యపతిభక్తి ప్రదర్శించిరవినిర్దోషిత్వాన్ని రుజువుపరుస్తుంది. డబ్బుకు కక్కుర్తిపడి రావుబహద్దూరను ఆయన పెద్దబ్బాయిని హత్యచేసిన గంగులుకు ఉరిశిక్షవిధించారు ఈ హత్యలతో ప్రత్యక్షసంబంధమున్న రావుబహద్దూర్ నతికి 7 సంవత్సరాలకారాగారశిక్షవిధించారు.

•

చివరకు వాణి, రవి ఏకమవుతారు

అమాయకురాలు నుబ్బులుగా విజయనిర్మలచాలా చక్కగా నటించినది. చిలిపి చేష్టలనుచక్కగా ప్రదర్శించినది రాములుగా ఎస్. టి. రామారావు, శ్రీదేవిగా సావిత్రి కొండలరావుగా గుమ్మడి తమతమ పాత్రలకు జీవంపోశారు రవిగా చంద్రమోహన్ వాణిగా లక్ష్మి చక్కగా నటించారు. చిన్నయ్యగా రాజబాబు హాస్యం ప్రేక్షకులను గిలిగింతలు పెట్టినుంది. గంగులు పాత్రకు సత్యనారాయణ జీవంపోసాడు ఇంకా మిక్కిలినేని, అల్లు రామలింగయ్య, ధూళిపాళ, బాలయ్య. డాక్టర్ శివరామకృష్ణయ్య, ఛాయాదేవి, రుక్మిణి తదితరులు పాత్రోచితంగా నటించారు. డాక్టర్ నారాయణరెడ్డి రచించిన పాటలు, టి. వి రాజు, విజయా కృష్ణమూర్తి సమకూర్చిన సంగీతం బాగుంది

'శకుంతలా-దుష్యంతుడు' నృత్యనాటిక బాగుంది. నన్నివేళాన్ని కళాత్మకంగాతీర్చిదిద్దారు.

ఎం ఇగన్నాథరావు నిర్మించిన ఈ చిత్రానికి శ్రీ కాశీనాథుని విశ్వనాథ్, దర్శకత్వం వహించారు దర్శకులే కథ, స్క్రీన్‌ప్లేకూడా వ్రాసారు

— జి. కృష్ణయ్య

—'కూతురే కోడలు'—

'కూతురే కోడలు' చిత్రం దాదాపు ఐదు రీళ్లకుపైగా పూర్తయింది. ఇంతవరకు రెండు పాటలు చిత్రీకరించారు.

ఈ నెల 16-26 వరకు నగరంలో 3 పాటలు చిత్రీకరించబోతున్నారు.

అన్నా చెల్లెళ్ల అనురాగం పునాదిగా కలిగి కన్నకూతురే పెంచిన కోడలును పెళ్లిచేసుకొని తన ఇంటికి కోడలుగా రావడం ఈ చిత్రం ఇతివృత్తం.

ఈ చిత్రంలో శోభన్‌బాబు, రామ్మోహన్, ప్రభాకర్‌రెడ్డి, రావికొండలరావు, అల్లురామలింగయ్య, కె వి చలం, విజయలలిత గీతాంజలి, హేమలత, ఝాన్సీ, విజయశ్రీ సంధ్యారాణి, మాస్టర్ ఆదినారాయణ, బేబీబ్రహ్మజీ. బేబీగౌరి తదితరులు ఉన్నారు.

వి కృష్ణన్ కథ. ఆదుర్తి నరసింహమూర్తి మాటలు, నారాయణరెడ్డి, దాశరథి కొనరాజు పాటలు వ్రాసారు కె వి. మహాదేవన్ సంగీతం సమకూర్చారు, అల్లూరి పూర్ణచంద్రరావు, ఎం. చంద్రశేఖర్ నిర్మించే ఈ చిత్రానికి వి. లక్ష్మీదీపక్ దర్శకత్వం వహించారు.

• • •

బంగారుతల్లి

బాబూఫిక్చర్స్‌వారి బంగారుతల్లిచిత్రం ఫిబ్రవరి నెలలో ఎడిటింగ్ రీ రికార్డింగ్ పనులన్నీ పూర్తి చేసుకొని మార్చినెలలో లక్ష్మీఫిక్చర్స్‌ద్వారా విడుదలవుతోంది.

ముఖ్యపాత్రలలో జమున జగ్గయ్య, శోభన్‌బాబు. కృష్ణంరాజు నాగభూషణం, అల్లు రామలింగయ్య, సాక్షిరంగారావు. కోళ్లసత్యం వెన్నిరాడై నిర్మల, బాలసరస్వతి. నిర్మల. మాస్టర్‌రాము తదితరులు నటించారు

దర్శకత్వం: చాణక్య. సంగీతం: ఎస్. రాజేశ్వరరావు. మాటలు, పినిశెట్టి,పాటలు: దేవులపల్లి కృష్ణశాస్త్రి,సి నారాయణరెడ్డి,శ్రీశ్రీ దాశరథి.కొనరాజు,పోతోగ్రఫీ: కమల్ హాసన్, ఎడిటింగ్: మార్తాండ్. కళ: వాలి, డ్యాన్స్: వెంపటి సత్యం. అసోసియేట్ డైరెక్టర్: ఈరంకి శర్మ, నిర్వహణ. జి వి. కృష్ణారావ్. నిర్మాతలు: బేగోండి హరిబాబు. వాడుశేషగిరిరావు.

"కవిరత్న" నీలాజంగయ్య

(5వ పేజీ తరువాయి)

కవిరత్న రచించగన్

"రమ్యవథము" యను ఖండకృతిలో "నా కవిత్వమ్ము దీనజనమ్ము కొఱకు పతిత మానవజాతి జాగృతిని గూర్చ విశ్వసాహిత్యమునకు శాశ్వతయశమ్ము గూర్చుటకెగాని యితరమ్ముగోరదెట్లు"

కవిదైవంబనుమాట నిక్కమది సత్కావ్యంబు నిర్మించినన్ రవియై వెల్గుధరాతలంబున జగత్ప్రజ్ఞంబు పోషింప, భారవి ముఖ్యామర కావ్యకర్తలు జగదదాపరుల్ గారె! యీ భవమెల్లన్ కవిదెంద మందమృత వాగ్ప్రదాకృతిన్ వెల్గెడిన్.

ఎవరు కవియన్నమాట యీ యవని మీద
తేలలేదింక ముందును తేలబోదు
ప్రతిపుటంబున కవిత ప్రస్పందమందు
ఘనపురాకృత పుణ్య భాగ్యంబువంది.

"కవితా కమలోద్భవలు" యను గ్రంథములో నూత్రవచనాలుగలవు, "సుమమాల" యను ఖండ కావ్యమును "ఆఱుబుఱకథలు" యను గ్రంథమును ప్రచురణ మొనర్చిరి "బుచ్చిలింగ వద్యాలు" యను 280 ఆటవెలదులను సమకూర్చి హాస్యరసభరితములుగా

సంపు దురాచార విషవృక్ష జాలములకు నిశిత కుఠారములన వచ్చును.మచ్చునకు రెండు.

•

ఖరము గద్దెనెక్క మనతరాని విద్యమ్ము
గ్రంథమెంతొ వ్రాయ కవియుగాడు
ఎద్దునెక్కగానే యీశ్వరుండెట్లగు
లచ్చనంగ ఐతుకు బుచ్చిలింగ.

ఇచ్చె వేడ్చుకొంటు ఏమేమొయను కొంటు మెచ్చి యిచ్చె నొకటిమేటిదండ కవితుండు గుడ్డ గంగిరెద్దుకుళ్ళాల్య లచ్చనంగ ఐతుకు బుచ్చిలింగ! ఈ పద్యములను వలు కవి సమ్మేళనములలో పఠించగా సదస్యులెంతో ఆనందించిరి.

వీరి ఆ ముద్రిత కావ్యాలు!-

బానవి కన్యక (పద్యకావ్యము),నవాత, (మహాకావ్యము) భావజంది, (ఖండికలు) శ్రీరామ శతకము. మంద్రామాల (సీస పద్య శతకము) మహా వళయము. (ఖండకృతి) నా పాటలు, వ్యాసరత్నావళి,మున్నగునవి గలవు

"ఏమకవియునైన నేను వందితుడనె,
కాదు వందితుండు కవిగ జగతి
కవికిసాటి భూమికనరాదు వినరాదు
కవి మహాత్ముడనుచు గనుడు జనులు,

ఏను కవియునైతి నీశ్వరుకృపవేత
ఎవ్వరేమి నాకు నీయగలరు. ఇచ్చువాడు భువికి నీశ్వరుండొక్కడే యిహమువరము కవికి నీశ్వరుండె

ఏరు సాహిత్యములో వినూత్న ప్రయోగము నల్పడమే ఆదర్శముగా గలవారు. కవితా కళాసౌందర్యాధారవమునకే జీవిత మంకితమొనర్చుచున్నారు. "కవయామిరత కుశాః" యను సూక్తిపీఠియెడద్యోతకమగుచున్నది.

రసరమ్య హృదయులు. నిరాడంబరులు నిష్కల్మలవులు, అనేక సాహిత్యప్రక్రియలలో నాటితేరిన యుద్గండకవి పండిత మార్తాండుడు.

నేను కవీశ్వరుండను పునీతము జన్మ తరించె దుష్టమాయా నిలయమ్ముగూలె, సుమహారసుగంధ మరంద మాధురుల్ మానవ లోకమెల్లకడు మంజుల రీతుల దన్నదివ్య సన్మానిత రమ్యరూపముల మాన్యత గాంతు దరాతలంబునన్ స్నేహశీలి. ప్రతిభాశాలి "కవిరత్న" శ్రీ నీలాజంగయ్యగారు సదాశయ సంపన్నుడు, సత్కవిజన్మ దరించి ధన్యుడయ్యెను, నల్లగొండ జిల్లా నువర్సిద కవి వరేణ్యులలో కవి రత్నమై భాసిల్లినాడు.

ఇంకో బిడ్డ కావాలనుకునే ముందు

ఆలోచించండి

ఇప్పుడున్న బిడ్డ
సంరక్షణ గురించి
శ్రద్ధ వహించరూ?

జీవనాధారమైన పాలు, దుస్తులు, ఆట వస్తువులు, పుస్తకాలు....మీరు ఇవన్నీ ఆమెకు కావాలనుకునేవి. అయితే ఇంకో బిడ్డ అప్పుడే పుట్టన్నమవుతే, ఇది సాధ్యపడక పోవచ్చు. అందుకని మరోబిడ్డ అంత త్వరితంగా అక్కరలేదని అనుకోరూ?

ప్రపంచమంతటా లక్షలాది దంపతులు కచ్చితంగా ఇదే అనుకుంటున్నారు. అన్ని విధాల సంపద్యంగా వుండేవరకూ, వారు ఇంకోబిడ్డ ఆగమనాన్ని వాయిదా వేసుకుంటున్నారు. మీరు కూడ నిరోధ్ సహాయంతో వారిపలె చేసుకోవచ్చు. నిరోధ్‌ని వాడటం ఎంతో సులువు, సురక్షితమూ అవటంచేత, పురుషుల సంతాన నిరోధక రబ్బరు తొడుగుగా ప్రపంచమంతటా పేరు పొందింది. ఈ రోజే ఒక ప్యాకెట్టుని ఎందుకు కొనకూడదు?

అన్ని చోట్ల 15 పైసల స్వల్పధరకే 3 తొడుగులు లభ్యమవుతున్నాయి. ఎందుకంటే దాని ధర ప్రభుత్వ సహాయం ద్వారా తక్కువగా వుంచబడింది.



ఇంకో బిడ్డ కావాలనుకునేవరకూ,

నిరోధ్ వాడండి.

లక్షలాది ప్రజలు కోరుతున్న సురక్షితమైన, సులువైన సంతాన నిరోధక తొడుగు!

davp 70/290

davp 70/509

డాక్టరవండి

పోస్టుద్వారా హోమియోపతి శిక్షణ ఎమ్. డి. హెచ్. డిప్లొమా పొందండి: ఉచిత ప్రాస్పెక్టసులకు వ్రాయండి.

MIND HOMOEOPATHIC COLLEGE. (ABS) SONEPAT (HARYANA)

దేవీఉపాసకులు

శ్రీ డి. ఎస్. రావుగారు

(జ్యోతిష్కులు)

వీరు కేవలము ముఖముచూచిగానీ, హస్తము చూచిగానీ మీ భూత, వర్తమాన భవిష్యత్ కాలములను గూర్చి వివరముగా జ్యోతిష్యము చెప్పగలరు మీ వ్యవహారములలో జయము, ఉద్యోగములలో ప్రమోషను, వివాహములు, ఆకస్మిక ద్రవ్యలాభము మున్నగు వివరములు తెల్పగలరు. ఒక్కసారి సంప్రదించి మీ జీవితాన్ని సుఖవంతము చేసుకొనండి

హోటల్ అయోధ్య
లక్డికాపూల్. ఫోన్ 86971/8
హైదరాబాదు.

(ఆర్. 4860)

యుద్ధానికి సన్నద్ధంగా ఉండాలని పంజాబ్ గవర్నర్ పిలుపు

లాహోర్, (పాకిస్తాన్ ఫిబ్రవరి 6 (యు.పి.ఐ.)

నేడు లాహోర్‌లో పౌరరక్షణ వలంటీరు కెన్నడూ లేనంత ఎక్కువ సంఖ్యలో పాల్గొనివెళిన ప్రదర్శనను నేడు వేలాది పాకిస్తానీయులు గుంపులు గూడి సందర్శించారు.

కాశ్మీర్‌కు చెందిన గెరిల్లా విద్దరు, గత మంగళవారంనాడు భారత విమానాన్ని లాహోర్‌కు మళ్ళించుకొనిపోయి, పేల్చివేసిన సంఘటనకు సంబంధించి ఈప్రదర్శన జరిగింది

ఈ సంఘటనపై భారత ప్రభుత్వం తూర్పు పశ్చిమ పాకిస్తాన్‌లను విడదీస్తున్న 11 వందల మైళ్ళ భారత భూభాగంపైగా ఆకాశంలో పాకిస్తానీ విమానాలు పోరాదని ఆంక్ష విధించి ఈసంఘటనకు కారకులైన కాశ్మీర్ దుండగులను పట్టి ఇవ్వాలనీ పేల్చివేసిన విమానానికై నష్టపరిహారం చెల్లించాలనీ పాకిస్తాన్‌ను కోరింది

తూర్పువంజాబ్ గవర్నర్ లెఫ్టినెంట్ జనరల్ అతికుర్‌రహ్మాన్ నేడు పాకిస్తాన్ ప్రజలకు ఒక విలువునిస్తూ వారు అధికసంఖ్యలో పౌర రక్షణ దళంలో చేరాలని విజ్ఞప్తి చేశారు

వలంటీర్ల ప్రదర్శనలను సందర్శించిన అనంతరం అతికుర్‌రహమాన్ రేడియోలో ప్రసంగిస్తూ పరిస్థితులు ప్రశాంతంగా ఉన్నప్పుడే ప్రజలుయుద్ధానికి సన్నద్ధులు కావటానికి తగిన తర్ఫీదు పొందాలనీ యుద్ధం ప్రారంభమైన తర్వాత తర్ఫీదు పొందాలనుకోవటంవల్ల ప్రయోజనం లేదని అన్నారు.

కీడా భూమి

హైదరాబాద్ కబడ్డీ జట్లు కెప్టెన్‌లుగా చెన్నగిరి, వినోదిని

హైదరాబాద్. ఫిబ్రవరి 6

ఈనెల 10 నుండి ఢిల్లీలో జరిగే 19వ జాతీయ కబడ్డి ఛాంపియన్‌షిప్ పోటీలలో పాల్గొనే హైదరాబాద్ పురుషుల, స్త్రీల జట్ల వివరాలు:

పురుషులు: సి చెన్నగిరి కెప్టెన్, (దక్షిణ మధ్య రైల్వే) ఆర్. జి ముద్గల్‌కర్, జె. నర్సింహ, బి. యాదగిరి కె. ఎల్లయ్య, నయ్యద్ నజీర్, కె. కిషన్ రావు, శ్రీనివాస్, కె. లక్ష్మణ్, ఓంప్రకాశ్ సి. సత్యనారాయణ్;

మేనేజరు. కోచ్: జె. శంకర్‌గౌడ్.

స్త్రీలు: కె. వినోదిని, కెప్టెన్, (గవర్నమెంట్ గర్ల్స్ జూనియర్ కాలేజి, నాంపల్లి) మెహల్ జైన్, చంద్ర ప్రభ, స్వయంప్రభ. ఎస్ వీరమణి, వమీల, కోకిలావటేల్ లతాషా, రీటా, ఆర్. వి. విజయలక్ష్మి, ఇందుమతి.

మేనేజరు: మాలతి ఆచార్యి, కోచ్: శంకరయ్య:

పీఏ. డి. మిషన్: శ్రీ పి. ఓంకార ప్రసాద్.

పులిమామిడి పట్వారీపై దాడి సంఘటనపట్ల దర్యాప్తునకు అభ్యర్థన

హైదరాబాద్, ఫిబ్రవరి 6

ఇబ్రాహింపట్నం తాలూకాలోని పులిమామిడి గ్రామ పట్వారీపై జనవరి 31న కొందరు వ్యక్తులు దెయిదేనుకున్న సంఘటనపై దర్యాప్తు జరిపించాలని కోరుతూ తెలంగాణ పటేల్‌దార్ సమాఖ్య ప్రధాన కార్యదర్శి శ్రీ కె నరసింగరావు శుక్రవారం ఢిల్లీలో హోంశాఖ

సందర్శించండి
అఖిలభారత పారిశ్రామిక ప్రదర్శనం, హైదరాబాద్
జనవరి 1వ తేదీ నుండి ఫిబ్రవరి 10వ తేదీ 1971 వరకు
భారతదేశంలోకెల్లా గొప్ప
బహుళార్థసాధక ప్రదర్శనం
ఆఖరు నాలుగు రోజుల ప్రదర్శనం

2వ వారం
గొప్ప పౌరాణిక చిత్రం
ప్లాజా 10-30 గం. నంగమ్ 11-30 గం.
ఫిబ్రవరి 7 తేదీ
"తుసైవన్" (తమిళం)
(కొంతభాగం కలర్ చిత్రం)
గమనిక: నంగమ్ వద్ద ఉంచబడిన హుండీ సేకరణలు
మరుదమలై దేవాలయానికి వినియోగపడును

నూతన సంవత్సర కానుక
ROJA BRAND HIGH CLASS BANIANS
ఈజిప్షియన్ యారన్‌తో తయారు చేయబడిన
రోజా బనీన్
రెడ్‌రోజ్, డిసెంట్, రోజ్‌ఫైన్
మరియు
77,777 బనియనులు
మీ అందమును పెంపొందించును
MANUFACTURERS: MADRAS KNITTING FACTORY TIRUPUR-4
ఆంధ్రప్రదేశ్ ఏజంట్స్: గాయత్రి ఏజన్సీస్ (ఫోన్ 3709) విజయవాడ-1
స్టాకిస్టు: ఫోన్: 44954
పి. వెంటయ్య
హోల్‌సేల్ హోజరీ మర్చంట్
75, మదీనాబజార్, హైదరాబాద్-2 (ఆం. ప్ర.)
(IZRA)

శస్త్రచికిత్స లేకుండా విశ్రాంతి పొందగలరు

బలహీనత మరియు అనేక విధములుగా సాధారణమైన మందులను తీసుకొనుట వలన బబ్బు వయముగా విసుగు చెందిన యెడల వెంటనే 20 సంవత్సరాల అనుభవంతో ప్రఖ్యాతి గాంచిన డా॥ రాయ్ గవర్నమెంట్ రిజిష్టర్డు సెక్స్ స్పెషలిస్టును సంప్రదించి తమ జీవితమును సుఖవంతం చేసుకొనుడు
వరములయొక్క బలహీనతను మందు వల్లనేకాక విద్యుచ్ఛక్తి యంత్రముల వలన కూడా బాగు చేయబడును. దీనివలన అతి త్వరలో విశ్రాంతి పొందగలరు సంప్రదించు సమయం ఉదయం గం. 8-00 నుండి 1-00 వరకు సాయంత్రం గం. 4-00 నుండి 9-30.
రాయ్ మెడికల్ హాల్
(1వ అంతస్తు, సెంట్‌మెరీస్‌రోడ్, మనోహర్‌టాకీస్ సమీపమున)
సికింద్రాబాద్
Phone: 72184

138 నియోజకవర్గాలలో ఒక్క దినంలోనే పోలింగ్‌కై ఏర్పాట్లు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6 (యు ఎన్ ఐ).
దేశంలోని 6 రాష్ట్రాలలోనూ, 7 కేంద్ర పాలిత ప్రాంతాలలోనూ మొత్తం 138 లోక్‌సభ నియోజక వర్గాలలో ఒకేరోజు వ్యవధిలో పోలింగ్ పూర్తి అవుతుంది
పైన పేర్కొన్న 6 రాష్ట్రాలు: 41 నియోజక వర్గాలున్న ఆంధ్రప్రదేశ్ 20 నియోజక వర్గాలున్న ఒరిస్సా 13 నియోజక వర్గాలున్న పంజాబ్. 9 నియోజక వర్గాలున్న హర్యానా. 40 నియోజకవర్గాలున్న పశ్చిమ బెంగాల్‌లు
ఈ 6 రాష్ట్రాలలోను పశ్చిమబెంగాల్లో మార్చి 10వ తేదీన మిగిలిన నాల్గింటిలో మార్చి 6వ తేదీన పోలింగ్ జరుగుతుంది
పశ్చిమ బెంగాల్ ఒరిస్సాల విధాన సభల ఎన్నికలుకూడా లోక్‌సభ ఎన్నికలతో బాటే ఒకే రోజున పూర్తి అవుతాయి
ఒకే రోజులో పోలింగ్ పూర్తి అయే కేంద్రపాలిత ప్రాంతాలు:- ఒక నియోజక వర్గం కల అండమాన్ నికోబార్ దీవులు (మార్చి 1) 2 నియోజకవర్గాలుగల గోవా దామన్ డయ్యూలు. ఒక నియోజకవర్గం కల పాండిచేరీలు (మార్చి 4) ఒక నియోజక వర్గం కల దాద్రా నాగర్‌హవేలీ నియోజకవర్గాలు కల ఢిల్లీ. ఒక నియోజక వర్గం కల చండీగఢ్‌లు (మార్చి 5) 2 నియోజకవర్గాలుకల త్రిపుర (మార్చి 7).

వయోజన విశ్వ విద్యాలయ పథకంపై పరిశీలన

ఉపరాష్ట్రపతి జి. ఎస్. పాఠక్ వివరణ

కురుక్షేత్ర ఫిబ్రవరి 6 (యు ఎన్ ఐ)
భారతదేశానికి వయోజన విశ్వ విద్యాలయం ప్రయోజనకరంగా ఉంటుందని ఉపరాష్ట్రపతి శ్రీ జి.ఎస్ పాఠక్ అన్నారు
ఉన్నతవిద్యకు వస్తున్న సౌకర్యాలు సంతృప్తిగా లేవని అందువల్ల ప్రభుత్వం వయోజన విశ్వవిద్యాలయ పథకంగురించి యోచిస్తున్నదని దీనివల్ల అర్హతగలవారందరు ఉన్నత విద్య అభ్యసించే అవకాశం కలుగుతుందని ఆయన అన్నారు
కురుక్షేత్ర విశ్వవిద్యాలయం స్వర్ణోత్సవంలో ప్రసంగిస్తూ ఆయన పై విధంగా పేర్కొన్నారు
సామాజికన్యాయం తెలుగుపడం మన పథకాశయాలలో ఒకటైనందున మన దేశస్థితిగతులకు వయోజనవిద్య అవసరమని దీనివల్ల ప్రజలందరికి సమాన విద్యా వకాశాలు లభిస్తాయని శ్రీ పాఠక్ వివరించారు

సమానం మళ్లింపుపై పాకిస్తాన్‌కు రాష్ట్ర ఐ.ఎన్.టి.యు.సి ఆక్షేపణ

(ఆంధ్రభూమి వతినిధి)
హైదరాబాద్, ఫిబ్రవరి 6
విమానాన్ని మళ్లించి లాహోరులో దాన్ని పేల్చివేసినందుకు పాకిస్తాన్‌కు రాష్ట్ర ఐ ఎన్ టి యు సి నేడొక అత్యవసర సమావేశంలో తీవ్ర ఆక్షేపణ తెలియజేసినది
పేల్చివేసిన విమానం నష్టపరిహారాన్ని చెల్లించవలసినదనీ, విమానాన్ని మళ్లించుకొనివెళ్లిన దేశద్రోహులను భారత ప్రభుత్వానికి అప్పగించవలసినదని వారు పాకిస్తాన్‌ను కోరారు
ఈ సమావేశానికి శ్రీ ఎస్ ఏ బాసిత్ అధ్యక్షత వహించారు. ఐ ఎన్ టి.యు సి. కార్యవర్గ సభ్యుడు శ్రీ మలిక్ మహమ్మద్ ఈ సమావేశానికి కన్వీనర్‌గా వ్యవహరించారు

ఫ్లైబిసైట్ ఫంట్‌తో సభ్యత్వం వదులుకున్న ఖైదీల విడుదల

శ్రీనగర్ ఫిబ్రవరి 6
నిషేధానికి గురియైన ఫ్లైబిసైటు ఫంటుతో సంబంధాలు తెంచుకొన్న 43 మంది ఖైదీలను శ్రీనగర్ జైలునుండి విడుదల చేసారు. ఫ్లైబిసైట్ ఫంట్‌కు రాజీనామా ఇచ్చినట్టు వారు లిఖితపూర్వకంగా ప్రకటించారు.

నేడు ప్రజాసమితి కార్యాలయంలో విద్యార్థుల సమావేశం

హైదరాబాద్ ఫిబ్రవరి 6
జంట నగరాల విద్యార్థులు పాతనగర విద్యార్థుల సమావేశం రేపు ఉదయం 11 గంటలకు ప్రజాసమితి కార్యాలయంలో జరుగుతుంది.
ప్రజా సమితి అభ్యర్థుల విజయానికి విద్యార్థులు ఐకమత్యంతో కలిసి పనిచేయడానికి అవసరమైన కార్యక్రమాన్ని ఈ సమావేశంలో రూపొందిస్తారు.
ఈ సమావేశానికి శ్రీ ఎన్. గోపాల్ అధ్యక్షత వహిస్తారు.

ఇందిర నామం వోటర్ల వశీకరణ మంత్రం

యోత్మల్ ఫిబ్రవరి 6 (పిటిఐ)
ప్రధాని ఇందిరాగాంధీ పేరుగానీ ఆమె చిత్రంగానీ వోటర్లను ఇట్టే వశంచెసుకుంటుంది
ఇందిరా గాంధీ చిత్రాలు ముఖ్యంగా తలపై చీరె చెంగుతో భారతీయస్త్రీకి సహజమైన హుందాతో గంభీరమైన ముద్రలోగల ఇందిరా గాంధీ నిలువెత్తు చిత్రాలను యోత్మల్ పట్టణంలో బొరస్తాలలో నిలుపడానికి కాంగ్రెసు పార్టీ సన్నాహాలు చేస్తున్నది ఈ చిత్రాల ఖ్యాతర్లను తొలుత ఊరేగిస్తారు.

కానుకుంట దేవాలయ పునరుద్ధరణ సంఘం

మెదక్ ఫిబ్రవరి 6
నర్సాపూర్ తాలూకా కానుకుంట గ్రామంలోని శ్రీ ఆంజనేయస్వామి దేవాలయ పునరుద్ధరణ సంఘసమావేశం దేవాలయ ఆవరణలో ఇటీవల జరిగింది.
ఈ క్రిందివారు 1971-72 సంవత్సర కార్యవర్గానికి ఎన్నికైనారు.
అధ్యక్షుడు: శ్రీ బి రామకృష్ణశర్మ, ఉపాధ్యక్షుడు: శ్రీ ఉ.రు వెంటయ్య, ప్రధానకార్యదర్శి శ్రీ కోమటివెంకయ్య సహాయప్రధానకార్యదర్శి: శ్రీ కోమటిసిదర్శన్. కోశాధికారి: శ్రీయెలిగేటివెంటయ్య
సభ్యులు: శ్రీయుతులు తాలవల్లిరాజయ్య పిట్ల నాగయ్య, దండరామయ్య, అవదూత భూమయ్య, కదారు మల్లయ్య, సి అయిలయ్య, పలుగు మల్లయ్య. పలుగురాఘవ రెడ్డి, పలుగుమోహన్‌రెడ్డి, తుడుంపెద్దులు. జి. వెంటయ్య
శ్రీ ఆంజనేయస్వామివారి దేవాలయానికి తక్షణమే మరమ్మతు పనులు ప్రారంభించాలనినూతనకార్యవర్గంనిర్ణయించింది

విద్యుచ్ఛక్తి అడ్మినిస్ట్రేటివ్ సిబ్బంది సంఘం

(ఆంధ్రభూమి వతినిధి)
హైదరాబాదు, ఫిబ్రవరి 6
విద్యుచ్ఛక్తి అడ్మినిస్ట్రేటివ్ సిబ్బంది సంఘం ఎన్నికలు ఇటీవల జరిగాయి ఈ క్రింది వారు నూతన కార్యవర్గానికి ఎన్నికైనారు
అధ్యక్షుడు శ్రీ యు.మదుసూదన్‌రావు ఉపాధ్యక్షుడు శ్రీ ఎమ్ వై. చిన్మయ మూర్తి, కార్యదర్శి శ్రీ సి ఎన్ ప్రసాదరావు సంయుక్త కార్యదర్శి సయద్‌సాకి బహదుర్ కోశాధికారి శ్రీ శేషగిరిరావు
మరి ఐదుగురు కార్యవర్గ సభ్యులు కూడా ఎన్నికైనారు.

ప్రభుత్వ యంత్రాంగ దుర్వినియోగం నిషేధానికి సుప్రీంకోర్టుకు పిటిషన్

తాత్కాలిక స్టే ఉత్తర్వు జారీచేయాలని అయిదు ప్రతిపక్షాల అభ్యర్థన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6 (యు.ఎన్.ఐ.)
అధికార పార్టీ ప్రభుత్వ యంత్రాంగాన్ని వినియోగించకుండా నిరోధించాలని కోరుతూ చరిత్రలో తొలిసారిగా అయిదు ప్రతిపక్షాలు నేడు ఢిల్లీ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశాయి
పిటిషన్ దాఖలుచేసిన పార్టీలు బి.కె.డి. ఎస్.ఎస్.పి, ప్రతిపక్షకాంగ్రెస్, స్వతంత్ర పార్టీ జనసంఘ్
ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ అధికార కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ జగజీవన్ రామ్, కేంద్ర ప్రభుత్వ సెక్రటరీలు నలుగురు కేబినెట్ సెక్రటరీ, చీఫ్ ఎలక్షన్ కమిషనరు పైన రిట్ పిటిషన్‌లో పిర్యాదు చేశారు
పిటిషన్ పరిష్కారమయ్యే వరకు ప్రభుత్వ యంత్రాంగాన్ని వినియోగించరాదని తాత్కాలిక స్టే ఉత్తర్వు జారీ చేయాలని ప్రతిపక్షాలు ఢిల్లీ హైకోర్టును కోరాయి
అధికార కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థుల విజయావకాశాలను పెరుగు పరచుకోవడానికి ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ, పార్టీ అధ్యక్షుడుశ్రీజగజీవన్‌రామ్ ప్రభుత్వ యంత్రాంగాన్ని ఉపయోగిస్తున్నారని, ప్రభుత్వ విమానాలను నామ మాత్రపు చార్జీలపై వారికి వినియోగార్థం ఇస్తున్నారని, మామూలుగా అయ్యే ఖర్చులో ఒక శాతం ఖర్చుతో పనివిశ్రమించుకోవడానికి వారికి ప్రభుత్వ యంత్రాంగం అవకాశం కలిగిస్తున్నదని పిటిషన్‌లో పేర్కొన్నారు
ప్రభుత్వ ధనంతో అధికార పార్టీ ఎన్నికల ప్రచారం సాగించడంవల్ల ప్రతిపక్షాల ప్రాథమిక హక్కులకు భంగం వాటిల్లిందని కూడా పిటిషన్‌లో పేర్కొన్నారు

మద్రాసు హైకోర్టు తీర్పుపై అప్పీలు

లోక్‌సభ రద్దుఅయిన తర్వాత శ్రీమతి ఇందిరాగాంధీ ప్రధానిగా కొనసాగడానికి వీల్లేదని, ప్రధాని ఆమె మంత్రివర్గం అధికారంలో కొనసాగరాదనీ ఈ వ్యవహారంపై నిర్ణయం జరిగే వరకు తాత్కాలిక ఇంజక్షన్ ఉత్తర్వు జారీచేయాలని కోరుతు సుప్రీంకోర్టులో నేడు అప్పీలు దాఖలైనది
మద్రాసు హైకోర్టు నిన్న ఒక రిట్ పిటిషన్‌పై ఇచ్చిన తీర్పుపైన సుప్రీం కోర్టులోఇవాళ అప్పీలు పెశారు
న్యాయమూర్తులు శ్రీ ఎస్. ఎం. సిక్రీ, శ్రీ జి. కె మిత్ర. శ్రీ కె. ఎస్: హెగ్డే, శ్రీ ఎ. ఎన్. గ్రోవర్. శ్రీ వి. జగన్ మోహన్ రెడ్డితో కూడుకున్న కాన్‌స్టిట్యూషన్ బెంచి విచారణజరుపుతుంది
మద్రాసు హైకోర్టు ఇట్టి రిట్ పిటిషన్‌ను పరిశీలించి నిన్న కొట్టివేసింది. అయితే ఈ వ్యవహారం రాజ్యాంగ సంబంధమైన వివరణకై సుప్రీంకోర్టుకు అప్పీలు చేసుకోవచ్చునని హైకోర్టు తీర్పులో స్పష్టపరచినది
మద్రాసుకు చెందిన ఒక న్యాయవాది శ్రీ యు ఎస్. ఆర్. రావు అప్పీలు పిటిషన్ వేసారు.

Wanted AGENTS!

నెలకు రు: 750/- లేదా మంచి కమీషన్ షాల్స్, చీరెలు: సూట్‌లెంగ్త్స్, రెడీమేడ్ దుస్తులు స్వెట్టర్లు మొదలగు వాటికి ఆర్డర్లు బుక్ చేయుట అనుభవం లేనివారికి మరియు నిరుద్యోగులకు అఖరు నదవకాశం ఉచిత నిబంధనలు, నమూనాలకు వ్రాయండి:
ALORE AGENCIES (12) ROOP NAGAR DELHI-7

శ్రీశైల యాత్ర
మహాశివరాత్రి స్పెషల్
9 దినములు
తి 22-2-71న బయలుదేరును.
రానుపోను చార్జి రూ॥ 24/- మాత్రం
రిజర్వేషనులకు
డి బి ఆంజనేయులు.
టి ఎస్ వి. సర్వీసు. అల్పాహారాలు
ఎదురుగా, సికింద్రాబాద్.
ఫోను 73277.
R-4857

ఉదయం 11-30 గం. ఆట
8 నుండి 11 ఫిబ్రవరి 1971 వరకు
Prabhat
"సంగీత లక్ష్మి"
ఎన్ టి. రామారావు. జమున ఎస్ వి. రంగారావు. సూర్యకాంతం. రమణారెడ్డి ఎల్ విజయలక్ష్మి. నాగభూషణం



హాబ్ డబ్
(ఆలిండియా రిజిష్టర్డు నెం. 409)
పిల్లల దస్తు, కడుపువాప్పు, మలబద్ధకము, కొక్కు వాప్పు మరియు అనేక రోగములకు 38 సం॥ నుండి హైదరాబాదు దక్కన్‌లో 10 జిల్లాలలో వాడుకలో నున్నది. ఈ మందు ప్రతి మెడికల్ షాపులో మరియు అన్నిచోట్ల దొరుకును.
హాబ్ డబ్ కం,
రేవ్ దేవాబావ అబ్దుల్ ఖయూం వీధి
మోజంజాహీమార్కెట్ హైద్రాబాద్-1
(ఆం ప్ర.) ఫోన్ నెం. 41984
(IZRA)

ఆకాశవాణి

సోమవారం 8-2-1971

హైదరాబాద్-ఎ

405.4 మీ(740 కిలో సై.)
62.50 మీ (4800 కిలో సై)
ఉ॥ 6.25 నుండి 7-45 వరకు
42.02 మీ (7140 కిలోసై)
ఉ॥ 8-00 నుండి 9-30 వరకు
42-02 మీ (7140కిలో సై)
ఉ॥ 9-45 నుండి సా॥ 5-15 వరకు
62.50 మీ (4800 కిలో సై)
సా॥ 5-55 నుండి రా॥ 10-25 వరకు
ఉ॥ 6-00వందేమాతరం మంగళధ్వని 6-10భక్తి కరంజని 6-40 ఎస్ ఎల్.ఎన్. శాస్త్రి వయోలిన్ 7-00 తెలుగులోవార్తలు 7-15భక్తిసంగీతం 7-30సంస్కృతపాఠము7-45సంకీర్తనం8-00హిందీలోవార్తలు 8-15 ఆంగ్లములో వార్తలు 8-30 పి. బెల్లప్ప 9-00 వాతావరణసూచన. ప్రసార సమాప్తి.
మ॥ 11-45 ఉన్నత పాఠశాలలకు 12-05 చిత్రసీమ 12-20 హిందీపాఠము 12-30 కార్మికుల కార్యక్రమము 1-00 యామినీ వరలక్ష్మి 1-30 ఆంగ్లములో వార్తలు 1-40 చిత్రసీమ 1-50 తెలుగులో వార్తలు 2-00 వాతావరణ సూచన. 2-30 ప్రసార సమాప్తి
సా॥ 5-30 విజయవాడవలె 5-55 ప్రసార విశేషాలు 6-00 ఆంగ్లములో వార్తలు 6-05 ప్రాంతీయవార్తలు 6-15 ఉర్దూలో వార్తలు (హైదరాబాద్ కడపలు మాత్రమే) 6-25 వ్యవసాయ దారులకు వార్తాప్రసారము 6-30 గ్రామసీమలు 7-00 తెలుగులో వార్తలు 7-15 వ్యవసాయం. గృహ నిర్వాహణ 7-30 ఎస్.ఎల్.ఎన్. శాస్త్రి వయోలిన్ 8-00 లలిత సంగీతం 8-30 చిత్రసీమ 8-45 హిందీలో వార్తలు(కడ,విశాఖపట్టణాలు మాత్రమే) 9-00 ఆంగ్లములో వార్తలు 9-15 విశాతరంగిణి ప్రశాశాఖ ప్రగతి 9-30 జానపదగేయాలు 9-45 రసమయి 10-00 పి. బెల్లప్ప 10-30 ఆంగ్లములో వార్తలు 10-35 వాతావరణ సూచన ఉనగణమన ప్రసార సమాప్తి

కడప

888.8 మీ 900 కిలో సై.)
సా॥ 5-55 నుండి రా॥ 10-25 వరకు
శనివారములు మాత్రమే
సా॥ 5-55 నుండి రా॥ 11-05 వరకు

విశాఖపట్నం

822.6మీ (980 కిలోసై)
సా॥ 5-55 నుండి రా॥ 10-25 వరకు

హైదరాబాద్-బి

217.4 మీ (1380 కిలో సై)
ఉ॥ 6-30 వందేమాతరం 6-10భక్తి సంగీత 6-25 హిందీలో వార్తలు 6-40 ఆంగ్లములోవార్తలు 6.45నందలాల్ హెచ్ 7-15 విద్యార్థులకు 7-45 సినీమ్ సంగీతం 8-15 హిందూస్థానీ సంగీతం 8-30 జానపద గేయాలు 8-45 చిత్రసీమ 9-00 ప్రసార సమాప్తి
మ॥ 2-00 ఎల్. రాయన్న; క్లారినెట్ 2-10 ఉర్దూలో వార్తలు 2-20 ఎల్. రాయన్న: క్లారినెట్ 2-30 బహినోస్ తెలియే 3-00 ప్రసార సమాప్తి
సా॥ 5-30 చిత్రసీమ 7-00 కర్ణాటక సంగీతం 7-30 చిత్రపటే సే 7-45 కదంబ కార్యక్రమము 8-15 పండిట్ జస్‌రాజ్ 8-45 హిందీలోవార్తలు 9-00 చిత్రపటే సే 9-15 ఉర్దూలోవార్తలు 9-30 ఉర్దూలో కార్యక్రమము 10-30 ఉనగణమన. ప్రసార సమాప్తి.

విజయవాడ

ఉ॥ 6-00 వందేమాతరం. సుప్రభాతం ప్రసార విశేషాలు 6-10 భక్తి కరంజని 6-40 ఆంగ్లములో వార్తలు 6-45 మూక ముఖాసరి 6-50 పొలం పనులు 7-00 తెలుగులో వార్తలు 7-15 ప్రాంతీయ సంగీతం 7-30 సంస్కృత పాఠం (హైదరాబాద్ నుండి రిలే) 7-45 సంగీత శిక్షణ (జూనియర్లకు) 8-00 హిందీలో వార్తలు 8-15 ఆంగ్లములోవార్తలు 8-30 హైదరాబాద్ వలె 9-00 ప్రసార సమాప్తి
మ॥ 11-45 ఉన్నత పాఠశాలలకు 12-05 వాద్యబృందం 12-30 కార్మికుల కార్యక్రమము 1-00 చిత్రతరంగిణి 1-30 ఆంగ్లములో వార్తలు 1-40 వనితా పంచలు 1-50 తెలుగులో వార్తలు 2-00 వాతావరణసూచన 2-01 విరామసంగీతం 2-30 ప్రసార సమాప్తి
సా॥6-30 బెహతా రాజారావు:వీణ6-55 స్థానిక ప్రకటనలు 6-00 ఆంగ్లములో వార్తలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 బాలవిహార్ 6-25 వ్యవసాయదారులకు వార్తా ప్రసారం6-30 చిత్రతరంగిణి7-00 తెలుగులోవార్తలు7-15 పంటసీమలు7-45 యువభారతి 8-25 యువభారతి 8-45 హిందీలో వార్తలు 9-00 ఆంగ్లములో వార్తలు 9-15 ఉదయ కుశలోపరి 9-30 జానపద గేయాలు 9-45 తన మయి సాహిత్య కార్యక్రమము 10-00 బెహతా రాజారావు: వీణ 10-30 ఆంగ్లములో వార్తలు 10-35 ఉనగణమన ప్రసార సమాప్తి

Printed by K. R. Pattabhiram, B.A. for the Proprietor of The Deccan Chronicle Press. 36, Sarojini Devi Road, Secunderabad. Managing Editor & Publisher: K. R. Nandagopal, B.M.E.R., Editor: Gora Sastry.

గ్రహబలం

(4వ పేజీ తరువాయి)

సహకారాన్ని అందజేస్తూనేఉంటారు. కాని ఈ వారపు అర్ధభాగాలలో మీరు మీ పిల్లల ఆరోగ్యం విషయంలో శ్రద్ధ వహించటం అవసరం. మీరీవారంలో ఏ ముఖ్య కార్యక్రమాలు తలపెట్టుకున్నా వాటిని ఈవారపు మధ్యభాగంలో నిర్వహించ ప్రయత్నించటం మంచిది. ఈ సమయంలో మాత్రమే మీకు అనుకూలమైన వాతావరణంఏర్పడుతుంది ఉన్నత స్థాయిగల మీ మిత్రుల సహాయసహకారాలు మీకు లభిస్తూనే ఉంటుంది కాని మీరు మీ ఆశయసిద్ధికై నిర్విరామంగా కృషి చేయక తప్పదు.

మీనం

పూర్వాభాద్ర 4 ఉత్తరాభాద్ర రేవతి:-
మీ కుటుంబ వాతావరణం సర్వసాధారణంగా మీకు మనశాంతిని ఉత్సాహాన్ని అంద జేయగలదిగానే ఉంటుంది ఈ వారపు ద్వితీయార్థంలో మీ గృహానికి అతిథులు విచ్చేయటమూ మీరు వారిని ఎంతగానో ఆదరించి వారి మన్ననకు పాత్రులు కాగలటమూ సూచించ బడుతున్నాయి. కాని వారపు ప్రథమార్థంలో మాత్రం మీరు మీ పిల్లల ఆరోగ్యం విషయంలోజాగ్రత్త వహించవలసి యుంటుంది మీ ఆర్థిక స్థితిని గూర్చి మీరీవారంలో ఏ మాత్రమూ చింతించవలసిన పనిలేదు ఈ వారపు ప్రథమార్థంలో మీరు తప్పక మీ చేతికి అందుతుందని ఎదురుచూచిన డబ్బు సకాలంలో మీకు లభించక పోయినప్పటికి మీకేమీ ఇబ్బందిని కలుగదు ద్వితీయార్థంలో మీకు మంచి ధనలాభం సూచించబడుతుంది అందువల్ల మీరీ వారాంతానికి అగణంత ఎత్తున మొత్తాన్నే నిలువ చేసుకొనగల్గుతారని చెప్పగల వీలున్నది మీ వృత్తివ్యాపార ఉద్యోగాలు అభివృద్ధి కరంగానే సాగిపోతాయి కోర్టుకు సంబంధించిన వివరాలు స్పెక్యులేషను ఈ వారంలో ద్వితీయార్థంలో మీకు అనుకూల ఫలితాల నీయగల్గుతాయి మీరీ వారంలో ఏ ముఖ్య కార్యక్రమాలు తలపెట్టుకున్నా వాటిని ఈ వారపు ద్వితీయార్థంలో నిర్వహించ ప్రయత్నించటం మంచిది ప్రథమార్థం మీ కంతగా అనుకూలమైన వాతావరణాన్ని ఏర్పాటు చేయలేక పోవచ్చు ఉన్నత స్థాయిగల మీ మిత్రుల సహాయ సహకారాలు మాత్రం మీకు లభిస్తూనే ఉంటాయి. మీ ఆరోగ్యం సంతృప్తి కరంగానే ఉంటుంది.

నేడే సాయంకాలం 7-30 గం.
విలన్ శ్రీ రాజనాలను తెలుగు నాటకంలో ప్రత్యక్షంగా చూడటానికి ప్రేక్షకులు గాంధీభవన్, థియేటరుకు, అనంతాత్మకంగా తరలి రానున్నారు.
జంట నగరాలలో ప్రప్రథమంగా వలన చిత్ర నటీనటులను ఒకేపాటి చూసే అవకాశం
శ్రీనివాస నాట్య మండలి సమర్పించు
"పద్మశ్రీ"
శ్రీ రాజనాల అండ్ పార్టీ
గాంధీ భవన్ హైద్రాబాద్
అడ్మిషన్ రేట్లు: రూ. 20/-, 10/-, 5/-, 3/-
టికెట్లు ఆటల సమయములో గాంధీభవన్ థియేటరులో లభిస్తాయి
అడ్వాన్స్ బుకింగ్: దానయ్య పాన్ షాపు (హైదరాబాదు సూపర్‌బజారు ఎదుట); హోటల్ స్వరాజ్య, చిక్కడపల్లి, తాజ్‌మహల్ హోటల్, ఆనంద భవన్ సికింద్రాబాద్, చంద్రయ్య పాన్ షాప్ బుక్ స్టాండు ట్రాప్ బజారు.
8-2-1971 తేది రా. 9-30 గం గుజరాతీ సేవా మండల్ సికింద్రాబాద్.
(H.A.)

రేపే ప్రారంభం
ఫ్యాషన్స్ వారి
సరిక్రొత్త షోరూమ్
సోమవారం 8 ఫిబ్రవరి 1971 సాయంకాలం 5 గం.
బషీర్‌బాగ్, లేడీహైదరీర్డబ్ ఎదుట.
ప్రారంభించ ఒడంబడి
చీరెల విక్రయంలో నూతనరికార్డును స్థాపించగలదు

హోటల్
ప్రశాంతి
(ఎయిర్ కండిషన్డు)
మాంసాహార శాఖాహారముల భోజన గృహము కోఠి సుల్తాన్ బజారు, ద్యాంక్‌స్ట్రీట్ ఇండియన్ బ్యాంకు పైభాగమున. హైదరాబాదు ఫోన్: 45681
ఆధునిక ఏయిర్‌కండిస్డ్ హాలుతో జంటనగరాల కేంద్ర స్థానములో నెలకొనియున్న అత్యుత్తమ భోజనశాల
* రుచికరమైన భోజనము
* వ్యక్తిగతమైన సేవ
* సుఖప్రదమైన వసతి
మరియు గృహవాతావరణం గలది
ఒక్కసారి విచ్చేసిన మీరే సంతృప్తులు కాగలరు
(H.A.)

ఐయొడెక్స్®
నడుం నొప్పి నివారణకు
బెణుకులు, వాపులు తగ్గడానికి

■ నిజంగా బాధను నివారిస్తుంది
■ వాపులు తీసివేస్తుంది
■ దెబ్బతిన్న గ్రంథులను బాగుచేస్తుంది
ASP/IKF-2A-TEL
ఐయొడెక్స్ ఏ విధంగా విజయం ఉపశమనం కలిగిస్తుంది.
శరీరంలో ఏ భాగమైనా వాచినా, దెబ్బతగిలినా, వ్యాధిగ్రస్తమైనా ఆ భాగం బాగా పెట్టడమే దానికి గుర్తు. పెయిన్ బామ్‌ల బాదాపు అన్నీ కాస్తాంతి కంటా మాత్రమే ఆ భాగంలో బాధను ఆపివి పెట్టగలవు. కాస్తీయ వద్ద తుంపై తయారుచేయబడిన ఐయొడెక్స్ ఒక్కటే ప్రత్యేక ప్రక్రియ ఔషధములను కలిగివున్నందున బాధనుగాని, వాపునుగాని, దెబ్బతిన్న గ్రంథులనుగాని వేగంగా ఉపశమింప చేస్తుంది.
దీనిని తయారుచేయడాని కుపయోగించిన ప్రత్యేకమైన అంబుజన్ పై దక్కాన్ని శీఘ్రపరిచి. మృదుత్వం చేకూర్చడమేగాక, చర్మం లోపలికిపోయి గ్రంథులలోనికి చొచ్చుకొనిపోతుంది.
ఈ విధంగా లోపలికంటా పోయిన రీసర్‌ఫైమ్డ్ ఐయొడిన్ వాపుని తేగడంతోనూ, పగులుకొట్టుకుంటాను, జిల్లా పట్టిందకుండాను బాధను నివారిస్తుంది. రక్త ప్రసారాన్ని ఆకోరికంచేసి, దెబ్బతిన్న గ్రంథులు వెంటనే కోలుకునేలట్టుబాటా చేస్తుంది.
దీనిలో చేర్చబడిన మెథిల్ సాలిసాయలేట్ వెనువెంటనే బాధను నివారించగలిగినట్టి శక్తివంతమైనది.
ఐయొడెక్స్ వాడి బాధనుండి విముక్తి పొందండి. ఉపశమనం పొందండి.
ఐయొడెక్స్
కీళ్లనొప్పులు ● వాపులకు ● కండరాల నొప్పులకు, తీపులకు ● నడుం నొప్పికి ● కీళ్ల నొప్పులకు, వాపులకు.
IODEX
IODEX METHYL SALICYL
SK&F